ANDHRA JYOTI, VIJAYAWADA. Regd No. H 543

ఉదయం

TELEPHONE : 4343

121294
~~12493~~ **

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా రు. పై.	పోస్టు ద్వారా రు. పై.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

వర్క్యులేషన్ మేనేజర్

ఆంధ్రజ్యోతి, పో.బా.నం. 334 విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 9 సంచిక 187 విజయవాడ, జనవరి 8, 1969 బుధవారం 6 పేజీలు 12 పైసలు

గ్రామీణ ప్రాంతాలలో విద్యాభివృద్ధికి తీవ్ర కృషి ఆవశ్యకత

నిధుల సేకరణకు సెస్సు విధింపు వంటి పద్ధతుల నవలంబించాలని కేంద్ర సలహా మండలి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 7—

ముఖ్యంగా ప్రాథమిక విద్యాభివృద్ధికి అదనపు వనరులను సమకూర్చే నిమిత్తం ప్రత్యేక సెస్సు విధించడం ద్వారా నిధులను సేకరించాలని విద్యాసంబంధమైన కేంద్ర సలహామండలి స్థాయీ సంఘం నేడు సిఫార్సు చేసింది.

చతుర్థ ప్రణాళికా కాలంలో గ్రామీణ ప్రాంతాలలో విద్యాభివృద్ధిపై కృషిని కేంద్రీకరించాలని, పల్లె ప్రాంతాలలో ప్రాథమిక విద్యాభివృద్ధికి అధిక ప్రాముఖ్యం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయడానికి కేంద్ర సలహామండలి స్థాయీ సంఘం నిర్ణయించింది.

స్థాయీ సంఘం రెండురోజుల సమావేశం అనంతరం పత్రికలవారికి తర్వాల వివరాలను వెల్లడిస్తూ కేంద్ర ప్రభుత్వ విద్యా సలహాదారు శ్రీ నాయక్ చతుర్థ ప్రణాళికలో విద్యకు కేటాయించిన 1300 కోట్ల రూపాయల పెట్టుబడిని 850 కోట్లకు తగ్గించినట్టు చెప్పారు. ఇది ప్రాథమిక విద్య అభివృద్ధికి దెబ్బ కాగలదని ఆయన అన్నారు.

ఈ నిధుల లోటును భర్తీచేయని పక్షంలో ప్రస్తుతం సాగుతున్న ప్రాథమిక విద్యాభివృద్ధి తుంటువడిపోగలదని ఆయన పేర్కొన్నారు. ఈ లోటు భర్తీ చేసేందుకు, సేకరణ పరిశ్రమలలోను, కళాశాలలోను అభివృద్ధి నిధులు ఏర్పరచడం ద్వారా స్థానికంగా వనరులు సేకరించాలని కమిటీ సూచించినట్టు ఆయన చెప్పారు. విద్యా సెస్సు విధింపు, తగిన ఎద్దతిలో సహాయక గ్రాంటులు మంజూరు, ప్రభుత్వంనుంచి, ప్రజలనుంచి ఋణాల ద్వారా భవనాల నిధులు సేకరణ జరపాలని కూడా మరి కొన్ని సూచనలు చేసినట్టు ఆయన చెప్పారు.

ప్రస్తుతం వున్న నిధులను పొదుపుగాను, వివేచనతోను వినియోగించుకొనాలని కూడా కమిటీ సూచించినట్టు శ్రీ నాయక్ వెల్లడించారు.

సమస్యలను శక్తివంతంగా పరిష్కరించగలిగేట్టు విధంగా రాష్ట్రాలలో విద్యా శాఖలను తయారుచేయడానికి చర్యలు గైకొనాలని నిర్ణయించారు. విద్యాశాఖాధికారులకు తగి శిక్షణ విద్యాలయ కూడా ఏర్పరుచుకోవడం జరిగింది.

శిక్షణ ఎదకాల వివరాలను గురించి చర్చించే నిమిత్తం రాష్ట్ర విద్యాశాఖల డైరెక్టర్లు ఈ నెల 16 నుంచి బెంగుళూరులో సమావేశం జరుపుతారు.

దేశమంతట 1500 మంది సీనియర్ అధికారులకు శిక్షణ నివ్వడానికి సంకల్పించారు ఈ అధికారులు తరువాత ఉపాధ్యాయులకు శిక్షణ నిస్తారు. పాఠశాల విద్యాబోధనం అభివృద్ధి పరచడమే ఈ పథకం లక్ష్యమని శ్రీ నాయక్ వివరించారు.

ఇక్కడ జరిగిన నిర్ణయాల అమలుజరపడంలో సాధించిన అభివృద్ధిని పరీక్షించే నిమిత్తం ఏప్రిల్‌లో జైపూర్‌లో స్థాయీ సంఘం సమావేశం జరుగగలదని ఆయన వెల్లడించారు.

రాష్ట్ర విద్యాపథకాల స్థాపన, బాలికల విద్య, శాస్త్రవిద్య, బోధనా విద్యలకు ప్రత్యేక పథకాల నిర్వహణవంటి కార్యక్రమాలను కేంద్రం నిర్వహించాలని కూడా సమావేశంలో సిఫార్సు చేశారు.

త్రిభాషా సూత్రం

త్రిభాషా సూత్రం గురించి స్థాయీ సంఘం ఒక నిర్ణయానికి వచ్చింది. ఈ సూత్రాన్ని హిందీ మాటాడే ప్రాంతాలలో హృదయ పూర్వకంగా అమలు జరపని పక్షంలో మరికొన్ని ప్రాంతాలలో పెక్కు ఇబ్బందులు ఏర్పడే అవకాశాలున్నాయని స్థాయీ సంఘం సూచించింది.

ఎన్నికల ప్రచారంలో బీహార్ నాయకుల పాత్ర

రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ శర్మ, పరిశీలకులు శ్రీ సంజీవయ్యల ఆందోళన

పాట్నా, జనవరి 7—

మధ్యంతర ఎన్నికలలో రాష్ట్ర కాంగ్రెస్ అగ్ర నాయకులు హృదయ పూర్వకంగా పనిచేయక పోవడంపట్ల బీహార్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఏ పి శర్మ, ఏ.ఐ.సి సి, పరిశీలకుడు శ్రీ డి సంజీవయ్య తమ ఆందోళనను వ్యక్తపరిచారు

ఈ రాష్ట్ర అగ్రనాయకులకు పార్టీ టిక్కెట్లు యివ్వలేదు. వారిపై వచ్చిన కొన్ని అవినీతి ఆరోపణలపై విచారణజరుగుతున్నందున వారికి పార్టీ టిక్కెటు యివ్వలేదు

శ్రీ శర్మ విన్న ఒక ప్రకటనచేస్తూ, ప్రధాన మంత్రి హోం మంత్రి రాష్ట్రంలో పర్యటించి ఎన్నికల ప్రచారం చేయగా, స్థానిక నాయకులు ఎన్నికల ప్రచారంలో పాల్గొనడానికి అయిష్టంగా వున్నారని తెలియజేశారు.

శ్రీ శర్మ ప్రకటనతో శ్రీ సంజీవయ్య పూర్తిగా ఏకీభవించారు.

రాష్ట్ర నాయకులతో సంప్రతించి వారి ఎన్నికల పర్యటనను రాష్ట్ర కాంగ్రెసు కమిటీ చేస్తున్నదని, నామినేషన్ దాఖలు చేసిన తరువాత వారు రాష్ట్రంలో విస్తృతంగా పర్యటిస్తారని శ్రీ శర్మ ఆశాభావం వ్యక్తపరిచారు.

పంజాబ్‌లో

అమృతసర్, జనవరి 7— పంజాబ్‌లో జరగబోయే మధ్యంతర ఎన్నికలలో పోటీ చేయకూడదని తమ పార్టీ నిర్ణయించుకున్నట్టు పంజాబ్ బియోపార్ మండలి అధ్యక్షులు డాక్టర్ గోపాలదాస్ విన్న ఇక్కడ ప్రకటించారు.

మధ్యంతర ఎన్నికలలో పోటీ చేయడానికి విన్న ఇరవైనాలుగు మంది తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు

ఇరవై ఒక్క స్థానాలలో అకాలీదళ్‌కు, జనసంఘానికి ఎన్నికల సర్దుబాట్లు కుదిరాయి, అకాలీదళ్ సహాయం లేకుండా జనసంఘం 32 స్థానాలకు పోటీ చేస్తుంది

భారత రిపబ్లికన్ పార్టీ (అంబేద్కరైట్స్) పంజాబ్ రాష్ట్రంలో పదిహేడుమంది అభ్యర్థులను నిలబెట్టనున్నట్టు అపార్టి విన్న విడుదల చేసిన పత్రికాప్రకటన ఒట్టి తెలుస్తున్నది

బీహార్‌లో

పాట్నా, జనవరి 7—బీహార్‌లో జరగబోయే మధ్యంతర ఎన్నికలలో 70 వేల మంది గ్రామవాలంటీర్లను పోలింగ్ కేంద్రాలలో రాష్ట్ర ప్రభుత్వం వినియోగిస్తుంది ప్రతిపోలింగ్ కేంద్రంలోను ఇద్దరు వాలంటీర్లను నియమించనున్నట్టు పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ తెలియజేశారు వీరు గాక 40 వేల మంది పోలీసు అధికారులను పోలీసులను వినియోగిస్తామని కూడా ఆయన చెప్పారు.

దాల్మియాపురంలో శ్రీ జితేంద్రసింగ్, రాజ్ మహల్ నుంచి శ్రీ నాథ్‌మల్ దోకాలియాలు మధ్యంతర ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులుగా బీహార్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఏ పి. శర్మ నామినేషన్ చేశారు. ఈ రెండు నియోజక వర్గాలలోను కేంద్ర ఎన్నికల కమిటీ నియమించిన అభ్యర్థులు యిద్దరూ పార్టీ టిక్కెట్లు నిరాకరించడం వలన ఇప్పుడు శ్రీ శర్మ వీరిద్దరిని నామినేట్ చేశారు.

మధ్యంతర ఎన్నికలలో కాంగ్రెస్ వాదులు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు పాల్గొన్న విషయం కనిపెట్టి రిపోర్టు పంపించడానికి బీహార్ కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులను పదిహేడు జిల్లాలకు జిల్లా కొకరి చొప్పున పరిశీలకులుగా నియమించనున్నట్టు రాష్ట్ర ఎన్నికల నిర్వహణను ఏ. ఐ సి సి పరిశీలిస్తున్న శ్రీ డి సంజీవయ్య ఒక ఇక్కడ పత్రికా విలేకరులతో మాటాడుతూ చెప్పారు.

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని కూడా ఆయన చెప్పారు.

శ్రీ సి. బి. గుప్తా నామినేషన్ దాఖలు

లక్నో, జనవరి 7— మాజీ ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి బి గుప్తా విన్న రాష్ట్ర శాసనసభకు సరోజినీనగర్ నియోజకవర్గంలో తన నామినేషన్ పత్రం దాఖలు చేశారు.

కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ విజయ కుమార్ కూడా ఆ నియోజకవర్గంలో తన నామినేషన్ దాఖలు చేశారు.

లక్నోలో విన్న మొత్తం 16 మంది తమ నామినేషన్లను దాఖలు చేశారు.

శ్రీ సి బి గుప్తాకు వ్యతిరేకంగా ఐక్య సంఘటన ఏర్పాటుకు తాము నిర్ణయించామని ఉత్తర ప్రదేశ్ సంయుక్త సోషలిస్టు పార్టీ సంయుక్త కార్యదర్శి శ్రీ రమాశంకర్ గుప్తా చెప్పారు.

తమ పార్టీ అభ్యర్థిని బలపర్చవలసిందని. జనసంఘంతోసహా అన్ని ప్రతిపక్ష పార్టీలకు అయన విజ్ఞప్తి చేశారు

శ్రీ గుప్తాకు వ్యతిరేకంగా ఉమ్మడి అభ్యర్థిని ఎలబెట్టడానికి తమ పార్టీ అనుకూలమేనని రాష్ట్ర జనసంఘం కార్యదర్శి చెప్పారు.

తమ పార్టీ అభ్యర్థి ప్రతిపక్షాల అభ్యర్థులందరికంటే మంచివాడని. అందువలన తమ పార్టీ అభ్యర్థిని బలపర్చవలసిందని మిగిలిన ప్రతిపక్ష పార్టీలకు అయన సూచించారు

ఇదేవిధంగా మజ్దూర్ పరిషత్ కార్యదర్శి కూడా ఒక ప్రకటన చేశారు.

చతుర్థ ప్రణాళిక పెట్టుబడిని 850 కోట్లకు తగ్గించినట్టు శ్రీ నాయక్ వెల్లడి

"ఎందుకురా గుండూ నిచ్చెనెక్కుతున్నావ్?"

"పైనుంచి చూస్తే చంద్రుడిలో గోతులు, కొండలు కనబడతాయేమోనని"

వీనస్-5 ఫొటోలు

సోవియెట్ సంస్థ కృషి విజయవంతమైనట్టు వెల్లడి

మాస్కో, జనవరి 7— శుక్రగ్రహానికి రష్యా ప్రయోగించిన వీనస్-5 నోదసీనౌక ఫొటోలను మొన్న తీసినట్టు సోవియెట్ అధికార వార్తా సంస్థ టాస్ విన్న వెల్లడించింది.

ఈ ప్రయోగ కార్యక్రమం బాగా విజయవంతమైనట్టు టాస్ పేర్కొన్నది.

భూమండలం నుంచి 1,50 000 మైళ్ళ దూరానికి వీనస్-5 నోదసీ నౌక చేరినప్పుడు ఫొటోలు తీశారు.

కజఖ్‌స్తాన్ రాజధాని అల్మాఆటా సమీపాన సుమారు 1,500 కిలో మీటర్ల ఎత్తుగల పర్వతాలు కలవు అక్కడి నుంచి ప్రత్యేక మైన టెలిఫొటోలెన్స్ ద్వారా వీనస్-5 చిత్రాలు తీశారు.

ఈ చిత్రాలు ప్రశస్తంగా వున్నాయని టాస్ అభివర్ణించింది.

"బహు భార్యాత్వం బహు బాధాకరం"

కలకత్తా సభలో శ్రీ నిజలింగప్ప ఛలోక్తి

కలకత్తా, జనవరి 7 — నీతి తప్పిన భార్య కుటుంబ నాశనానికి తోడ్పడుతుంది. అందువలన భార్యను ఎన్నుకునేటప్పుడు తగిన జాగ్రత్త తీసుకోవాలని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప విన్న ఇక్కడ చెప్పారు.

తమ పార్టీతో విడిపోయిన పట్ల విశ్వాసాలు గల పార్టీలను పోల్చి చెబుతూ ఆయన ఈ ఉదాహరణ చెప్పారు.

ఎన్నికల సభలో ప్రసంగిస్తూ, బహు భార్యాత్వం జీవితానికి సుఖదాయకం కాదని, భార్యలనీతితప్పి వరిస్తే బాధలు మరింత ఎక్కువౌతాయని కూడా ఆయన చెప్పారు. చైనా పట్ల విధేయత కలిగిన కమ్యూనిస్టులతో కూడిన ఐక్య సంఘటన ప్రభుత్వాల విషయం ప్రస్తావించి శ్రీ నిజలింగప్ప ఈ విషయం చెప్పారు.

ఓటర్లు పెండ్లి కుమారుల వంటి వారని వర్ణించి, మధ్యంతర ఎన్నికలలో తగిన అభ్యర్థిని ఎన్నుకోవాలని ఆయన చెప్పారు.

తిరిగి గడ్డుస్థితిలో పడిన లెబనీస్ మంత్రివర్గం

ప్రభుత్వం రాజీనామా విషయమై పెసిడెంట్ హెలూతో ప్రధాని డాక్టర్ యాఫి చర్చలు

బీరూట్, జనవరి 7—

లెబనీస్ ప్రభుత్వం రాజీనామా విషయమై ప్రెసిడెంట్ చార్లెస్ హెలూతో తాను చర్చించినట్టు నిన్న రాత్రి ప్రధాని అబ్దుల్లా అల్‌యాఫి తెలియజేశారు

అయితే, తాను రాజీనామా లేఖను సమర్పించినట్లు చెప్పడం నిజంకాదని అయన ప్రకటించారు.

ప్రభుత్వం వుండడమా, పోవడమా అన్న విషయాన్ని ప్రెసిడెంట్ నిర్ణయానికి విడిచిపెట్టినట్టు డాక్టర్ యాఫి తెలిపారు.

ప్రెసిడెంట్ హెలూ నిర్ణయం ప్రకటితమయ్యే వరకు తాను ప్రధానిగా విధులను నిర్వర్తించగలనని అయన చెప్పారు.

బీరూట్ విమానాశ్రయంపై ఇజ్రాయెల్ ప్రతీకారదాడి చేసినప్పటి నుంచి జాతీయ ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి లేదా మరి కొన్ని పార్లమెంటరీ వర్గాలకు ప్రాతినిధ్యమివ్వడం ద్వారా ప్రస్తుత ప్రభుత్వాన్ని విస్తృతం చేయడానికి వీలుగా మంత్రివర్గం రాజీనామా చేయగలదన్న వదంతులు ప్రచారమైనాయి

కాని, ఇటీవల ప్రభుత్వ సభ్యులు కొందరు చేసిన రాజకీయ ప్రకటనలు పరస్పర విరుద్ధములై, స్పర్ధలు పొడసూపినట్టుగా తెల్పుతున్నవని ఇక్కడి పరిశీలకులు వ్యాఖ్యానించారు.

ఇజ్రాయెల్ దాడిని ప్రతిఘటించడానికి చర్యలను తీసికొనవలసిన దుకు కొందరు మంత్రులు ఒకరిపై మరొకరు [illegible] కున్నారు.

ప్రభుత్వ సంక్షోభం చెలరేగిన [illegible] అక్టోబరులో నిష్క్రమించిన సభ్యులతో శ్రీ నా[illegible] ఎస్తుత మంత్రివర్గం ఏర్పడింది. ప్రభుత్వ సంక్షోభం తలెత్తినప్పుడు ప్రెసిడెంట్ హెలూ రాజీనామా చేశారు. కాని, పార్లమెంట్‌లో వివిధ వర్గాలు ఒత్తిడి చేయగా అయన తర్వాత రాజీనామా ఉపసంహరించుకున్నారు.

పార్లమెంట్‌లో వివిధ వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించే విధంగా తాత్కాలిక పద్ధతిపై ప్రస్తుత మంత్రివర్గం ఏర్పడింది.

సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులపట్ల మరింతగా ఉదార వైఖరి

సెప్టెంబర్ 19న కేవలం గైర్‌హాజరైనందుకు మాత్రమే శిక్షింపబడినవారికి తిరిగి ఉద్యోగాలు

కేంద్ర మంత్రివర్గ ఆంతరంగిక వ్యవహారాల సంఘం నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 7—

గత సెప్టెంబర్ 19వ తేదీన కేవలం డ్యూటీకి గైర్‌హాజరైనందుకు మాత్రమే అరెస్టు కాబడి లేదా ప్రాసిక్యూట్ చేయబడిన కేంద్ర ప్రభుత్వోద్యోగులందరిని తిరిగి డ్యూటీలో చేరడానికి అనుమతించనున్నట్టు ప్రభుత్వం నేడు ప్రకటించింది.

అట్టి ఉద్యోగులు ప్రాసిక్యూట్ చేయబడినప్పటికి, వారిపై తిరిగి ఎట్టి క్రమశిక్షణ చర్యలు గైకొనరాదని నిర్ణయించినట్టు నేడు విడుదలచేసిన ఒక అధికార పత్రికా ప్రకటన తెలుపుతున్నది.

రాష్ట్రపతి జారీచేసిన ఆర్డినెన్స్‌లోని నాలుగవ సెక్షన్ క్రింద మాత్రమే నేరస్థులుగా పరిగణింపబడి, అరెస్టుకావడమో లేదా ప్రాసిక్యూట్ చేయబడడమో జరిగిన తరువాత ఉద్యోగంనుంచి తొలగింపబడిన ఉద్యోగులందరిని విశ్వాసాలను పరిశీలించిన పిదప, తిరిగి పనిలో చేరు కొనడం జరగగలదని కూడా ఆ పత్రికా ప్రకటన తెలుపుతున్నది

సమ్మె సందర్భంగా అరెస్టు కాబడి లేదా ప్రాసిక్యూట్ చేయబడి, తుదకు కోర్టుచే విడుదల చేయబడినందుకు మాత్రమే సస్పెండ్ చేయబడిన ప్రభుత్వోద్యోగులందరిని కూడా తిరిగి డ్యూటీ చేయడానికి అనుమతిస్తారు.

అయితే సమ్మెకాలంలో, అనుమతి లేకుండా గైర్‌హాజరైన కారణంగా, అట్టి ఉద్యోగస్తులు తమ పాత సర్వీసును కోల్పోగలరని ఆ ప్రకటనలో వివరించారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల వల్ల మరింత ఉదార వైఖరిని వ్యవహరించాలన్న నిర్ణయాన్ని ఈ నెల ఒకటవ తేదీన సమావేశమైన మంత్రివర్గ ఆంతరంగిక వ్యవహారాల ఉపసంఘం గైకొన్నది.

ఉద్యోగులకు ప్రత్యేకంగా అన్యాయం జరిగినట్టు ఏమైనా విజ్ఞప్తులు చేరినపక్షంలో వాటిని పరిశీలించి, సముచితమైన పక్షంలో అట్టి ఉద్యోగులకు న్యాయం చేకూర్చాలని అన్ని కేంద్ర ప్రభుత్వ శాఖలకు ఆదేశించడం జరిగింది.

కామన్వెల్త్ సభ ప్రారంభం

లండన్, జనవరి 7— కామన్వెల్త్ ప్రధానుల సమావేశం నేటి ఉదయం ఇక్కడ ప్రారంభమైంది. బ్రిటిష్ ప్రధాని హెరార్డ్ విల్సన్ అధ్యక్షత వహించారు.

ఈ సమావేశంలో 28 రాజ్యాలు పాల్గొంటున్నాయి. 1945 లో శాన్‌ఫ్రాన్సిస్కోలో జరిగిన ఐక్యరాజ్య సమితి ప్రథమ సమావేశం తర్వాత ప్రధానులు జరిపిన సమావేశాలలో కెల్లా ఇదే పెద్దది.

రావల్పిండిలో మహిళల ప్రదర్శన

రావల్పిండి, జనవరి 7— విన్న రావల్పిండి ముఖ్యవీధి షాహ్రాహ్ పహ్లీలో వెయ్యి మంది స్త్రీలు, 50 మంది విద్యార్థినులు దాదాపు రెండు గంటలపాటు నిరసన ప్రదర్శన జరిపారు.

పోలీసుల అత్యాచారాలను వారు గర్హించారు. విద్యాసౌకర్యాలను అభివృద్ధిపరచాలని కోరారు. స్త్రీలలో హెచ్చుమంది సంప్రదాయ సిద్ధమైన ముస్లిం ముసుగును ధరించారు. వారందరు నిరసన సూచకంగా నల్లని బ్యాడ్జీలను ధరించారు.

అందరిదీ ఒక దారి చైనాది మరొక.....

న్యూఢిల్లీ, జనవరి 7— మానవాళి శ్రేయస్సు, సుహృద్భావాల అవశ్యకతను వివరిస్తూ ప్రపంచ మంతటా లక్షలాది ప్రజలు శాంతి క్లాస్, పాదరక్షోస్ చిత్రాలలో కొత్తసంవత్సరం కార్డులను వెలువరించగా, చైనీస్ నాయకులుమాత్రం ఇందుకు విరుద్ధంగా మానవాళి వినాశనానికి విఘ్నమగు అణ్వస్త్ర ప్రయోగానికి సంబంధించిన పుట గొడుగులవంటి ఆకృతి గల చిత్రాలతో కార్డులను అమ్మకానికి పెట్టారు.

ఆ విధమైన ఒక కార్డు ఒక చైనీస్ నేహితుని నుంచి సోవియెట్ భూగర్భ శాస్త్రవేత్త శ్రీ ఎస్. ఐ స్మిరినోవ్‌కు అందిట్లు సోవియెట్ వార్తా సంస్థ "ఎస్పిఎన్" చెల్లించింది. "మావో భావాలకు లభించిన మరొక విజయం" అనే వ్యాఖ్య ఆ కార్డులో చిత్రం క్రింద వ్రాసి వున్నది

విమాన ప్రమాదంలో 11 మంది దుర్మరణం

మరి 17 మంది ప్రయాణీకులు బ్రతికి బయటపడినట్టు వార్త

బ్రిడ్‌పోర్ట్, జనవరి 7 — అలీఘెనీ ఎయిర్‌లైన్స్ సంస్థకు చెందిన కన్వాయర్ 880 విమానం 28 మంది ప్రయాణీకులతో, సిబ్బందితో వయవిస్తూ ఇక్కడ కూలిపోగా 11 మంది మరణించినట్టు తెలియవచ్చింది.

మంచు పట్టగా క్రమ్ముకొని వున్న సమయంలో బ్రిడ్‌పోర్ట్ విమానాశ్రయంలో దిగుతుండగా ఈ విమానం ప్రమాదానికి లోనైనట్టు ఎయిర్ లైన్స్ సంస్థ ప్రతినిధి చెప్పారు

కనీసం 17 మంది బ్రతికి బయటపడి వుంటారని ఆయన తెలియజేశారు.

కూలిపోయిన విమానానికి నిప్పంటుకోలేదని, రక్షణ చర్యలు చురుకుగా సాగుతున్నవని ఆయన చెప్పారు.

అమ్మాన్, జనవరి 6— నేడు రెండు పర్వతాలు జోర్డాన్ నది సమీపంలో జోర్డాన్-ఇజ్రాయెల్ దళాల మధ్య కాల్పులు జరిగాయి.

రైల్వే సిబ్బందికి నూతన సంవత్సర బహుమతి

రు.8 కోట్ల వ్యయంతో ఉద్యోగులకు హెచ్చుగా ప్రమోషన్లు ఇవ్వడానికి బోర్డు నిర్ణయం

పి. టి. ఐ. ఇంటర్వ్యూలో మంత్రి శ్రీ పూనాచా వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 7—

రైల్వేలను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి వీలుగా, రైల్వే శాఖలోని ఆఫీసర్లకు, అన్ని కేటగిరీల సిబ్బందికి "నూతన సంవత్సర బహుమతి"గా ఒక పథకాన్ని రైల్వే మంత్రి శ్రీ పూనచా నేడు ప్రకటించారు

రన్నింగ్ స్టాఫ్‌తోసహా ఒకటవతరగతి, రెండవ తరగతి, మూడవతరగతి రైల్వే సిబ్బందికి ఈ "నూతన పథకం" వల్ల ప్రయోజనం చేకూరగలదని, రైల్వేబోర్డు కూడా ఈ పథకాన్ని ఆమోదించినదని పి. టి. ఐ కిచ్చిన ఒక ఇంటర్వ్యూలో మంత్రి శ్రీ పూనచా తెలియజేశారు.

రైల్వే సిబ్బందికి పథకంక్రింద ప్రయోజనాలను లభ్యంచేయడానికి సాలీనా రైల్వేలకు ఎనిమిది కోట్ల రూపాయలు ఖర్చు కాగలదని ఆయన చెప్పారు.

ఒకటవ తరగతి ఆఫీసర్ల విషయంలో కొన్ని ఉద్యోగాలను జూనియర్ అడ్మినిస్ట్రేటివ్ గ్రేడ్‌నుంచి (1300 నుంచి 1600) ఇంటర్ అడ్మినిస్ట్రేటివ్ గ్రేడ్‌కు (రు. 1600-1800 లు స్కేలుకు) అప్‌గ్రేడ్ చేయడం జరిగిందని, రు. 700-నుంచి రు. 1250 గ్రేడులో గల కొన్ని సీనియర్ ఉద్యోగాలకు రు. 1300 నుంచి 1600 స్కేలుకు అప్‌గ్రేడ్ చేయడం జరిగిందని శ్రీ పూనచా చెప్పారు.

మూడు సంవత్సరాల నుంచి ఒకటవ తరగతి ఉద్యోగాలలో శాశ్వతికంగా పని చేస్తున్న రెండవ తరగతి అధికారులు అదే ఉద్యోగంలో వుంటే నిమిత్తం కొన్ని అదనంగా ఒకటవ తరగతి ఉద్యోగాలను సృష్టించనున్నట్టు ఆయన వివరించారు.

డ్రైవర్లు మోటారుమన్ గార్డు, షైర్‌మన్, అసిస్టెంట్ డ్రైవర్లు, బ్రేక్‌మన్, పంపర్లలో సహా రైలెంజిన్ బృందానికి రన్నింగ్ అలవెన్సులను పెంచుతూ ఇటీవలే ఒక ప్రకటన చేయడం జరిగిందని శ్రీ పూనచా చెప్పారు.

నాగర్‌కోయిల్‌లో ప్రశాంతి

నేడే పోలింగ్

నాగర్‌కోయిల్, జనవరి 7 — ప్రతిష్ఠాత్మకమైన నాగర్‌కోయిల్ పార్లమెంటరీ నియోజకవర్గంలో తీవ్రంగా జరిగిన ఎన్నికల ప్రచారం నిన్నటితో ముగియడంతో, నేడు నియోజకవర్గమంతటా ప్రశాంతంగా వుంది

రేపు జరిగే పోలింగ్‌లో అయిదు లక్షల మందికి పైగా ఓటర్లు పాల్గొంటారు. మరునాడు ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

పోటీలో ఏడుగురు అభ్యర్థులు వున్నప్పటికి, ముగురు మధ్య కాంగ్రెసు, డి.ఎం.కె నాయకత్వాన ఐక్యసంఘటన, మార్క్సిస్టు పార్టీల అభ్యర్థుల మధ్య పోటీ తీవ్రంగా వుంది.

మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్ కాంగ్రెస్ అభ్యర్థి పోటీ చేయడంతో ఇది ప్రతిష్టాత్మక సమస్యగా తయారైంది. ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీ ఎం. మతియాస్‌ను డి.ఎం.కె, బలపరుస్తున్నది.

సంక్రాంతికి

"కోప్ ఫాబ్రిక్స్" 10% రిబేటు

చేనేత వస్త్రముల అమ్మకంపై

ది 3-1-69 నుండి 13-1-69 వరకు

మా అన్ని విక్రయశాలల్లోనూ

ఈ సంఘమునకు అనుబంధించబడిన అన్ని ప్రాథమిక చేనేత సహకార సంఘములలోనూ లభించును.

కావలసిన చేనేత వస్త్రములను ఇప్పుడే కొని రూ 1 కి 10 పైసలు అదా చేయండి.

గమనిక : 12 వ తేదీ ఆదివారముకూడ అన్ని డిపోలు ప్రత్యేకముగా తెరచియుంచబడును.

ఆంధ్ర చేనేత సహకార సంఘము లిమిటెడ్,

విజయవాడ — 2.

1969 జనవరి 8 బుధవారం
శ్రీ శోభకనామ సంవత్సర పుష్య బహుళ చవితి
దవితి : ఉ॥ 6–59 మఖ : ఉ॥ 9–12
వర్జ్యం : సా॥ 5–38 నుంచి 7–19 వరకు

1969 జనవరి 9 గురువారం
శ్రీ శోభకనామ సంవత్సర పుష్య బహుళ పంచమి
పంచమి : ఉ॥ 7–50 పుష్య : ఉ॥ 10–32
వర్జ్యం : సా॥ 5–59 నుంచి 7–38 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

ఆంధ్రలో నక్సలైట్లు

ఆంధ్రప్రదేశ్‌లో నక్సలైట్ సమస్య పెద్దగా లేదని, అది ఆందోళన కరం కాదని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నది. ముఖ్య మంత్రి, రెవిన్యూమంత్రి, అధికారులు ఇట్టి ప్రకటనలు చేస్తున్నారు.

ఇటీవల శ్రీ కాకుళం జిల్లాలో పర్యటించిన రెవిన్యూ మంత్రి శ్రీ వి బి. రాజు అక్కడ జరుగుతున్న అఘాయిత్యాలను నక్సలైట్ చర్యలుగా చిత్రించరాదని వాక్రుచ్చారు. అవి కేవలం బందిపోటు ముఠాల చర్యలు మాత్రమే నని ఆయన అన్నారు.

ఆయన ఆ ప్రకటన ఒకవంక చేస్తుండగానే మరొక వంక పార్వతీపురం తాలూకా దక్షిణి గ్రామంలో నక్సలైట్ గిరిజనుల దాడి జరిగింది పాఠశాల భవనాన్ని, మరికొన్ని ఇళ్ళను వారు తగులబెట్టారని, పోలీసులకు, వారికి సంఘర్షణ జరిగిందని అధికార వార్త తెలుపుతున్నది.

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని జిల్లాలకు, వాటిలో కూడా కొన్ని ప్రాంతాలకు మాత్రమే నక్సలైట్ వర్గం చర్యలు పరిమితమై వున్నమాట నిజమే అయితే, అవి ఆందోళన కరం కాదని, బందిపోటు సంఘటనలు మాత్ర ఆందోళనని, నక్సలైట్ చర్యలు కావని, పత్రికలే ఆ విధంగా చిత్రిస్తున్నవని అనడం ఉషా ఇవరకు సమంజసమో తెలియదు గిరిజనుల ఈస్ట్‌కు సలను గురించి పత్రికలు ప్రచురిస్తున్న వివరాలు అధికారవర్గాల నుంచి వెలువడుతు న్నవి. ఆ దాడులు గిరిజనులలో నక్సలైట్ వర్గానికి చెందినవారు జరుపుతున్న వేనని అధికార వార్తలే తెలుపుతుండగా, మరొకవైపు అవి రాజకీయ సంబంధం కల దాడులు కావని, బందిపోటుల దుశ్చర్యలేనని మంత్రులు, అధికారులు కూడా ప్రకటించడం ఎంతవరకు సబబో అంతకంటె తెలియడం లేదు

రెవిన్యూ మంత్రి శ్రీకాకుళంజిల్లా ప్రాంతాలలో పర్యటించిన పిమ్మటే పై విధంగా ప్రకటించిన మాట నిజమే కాని, అదే విధంగా ఆయా ప్రదేశాలలో పర్యటించిన కొన్ని రాజకీయ పక్షాల ప్రముఖులు వాటిని రాజకీయ చర్యలుగానే భావిస్తున్నారు ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనులలో పలుకుబడి కోసం ఉగ్రవాదులు ప్రయత్నిస్తున్నారని, జరుగుతున్న దాడులవెనుక వారి చెయ్యి వున్నదని చెబుతున్నారు ఆయా ప్రాంతాలలో ప్రజలలో భీతాహం హెచ్చుతున్నదని కూడా అంటున్నారు ఈ రెండు కథనాలలో దేన్ని నమ్మవలెనో తెలియడం లేదు

కేవలం ఇవి బందిపోటు చర్యలే అయితే, ఎప్పుడూ జరుగుతున్నవే అయివుండాలి. కాని, ఇటీవల కొంత కాలంనుంచే ఇవి జరుగుతూ వుండడాన్ని బట్టి విద్రోహ చర్యలని అనుకోవలసి వస్తున్నది పశ్చిమ బెంగాల్‌లో నక్సల్ బారీ సంఘటనల తర్వాత, లెఫ్టు కమ్యూనిస్టు పార్టీతో అసంతృప్తి చెందిన ఒక వర్గం విడిపోయిన తర్వాత ఇవి అధికంగా జరుగుతున్నాయి ఉగ్రవాదానికి చెందిన ఈ వర్గం తన రాజకీయ భావాలను బహిరంగంగా ప్రచారం చేస్తున్నది మావో పద్ధతి విప్లవాన్ని ఈ దేశంలో తీసుకురావడమే తన లక్ష్యమని ఆ వర్గం చెప్పుకుంటున్నది ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనులను రెచ్చగొడుతున్నది. అక్కడకు ఇతర ప్రాంతాలనుంచి తమ కార్యకర్తలను దింపి గిరిజనులకు గెరిల్లా శిక్షణ ఇస్తున్నట్టు కూడా కొందరు చెబుతున్నారు

ఇటీవల కొలది వారాలలోనే ఆ ప్రాంతాలలో ఏడుసార్లు నక్సలైట్ గిరిజనుల దాడులు జరిగాయి అయినా, వీటిని చెదురుమదురు సంఘటనలుగా, సాధారణమైన బందిపోటు చర్యలుగా చిత్రించడం ఆశ్చర్యకరం ఇవి ఈ నాడు విప్లవమని చెప్పదగినంత స్థాయిలో లేనిమాట నిజమే కాని, కేరళ మొదలైన చోట్ల జరుగుతున్నవాటితో కలిపిచూస్తే, అవి నిస్సందేహంగా అరాజకంలో, మావో పద్ధతి విప్లవంలో విశ్వాసం కలిగిన ఒక రాజకీయవర్గం చర్యలని భావించకతప్పదు. వాటి పట్ల ఔదాసీన్యం వహించడం ఎంతమాత్రం తగదు. మిగిలిన వాటికంటె వెనుకబడి వున్న ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి చర్యలు గైకొనడం ఒక ఎత్తుగా, ఆ ప్రదేశాలలో ఉగ్రవాదులు కాలూనకుండా ఏరివేయడం మరొక ఎత్తుగా ప్రభుత్వం ఈ అరాజకవాదాన్ని మొగ్గలోనే త్రుంచివేయడానికి చేయవలసినదంతా చేయాలి

సివిల్ పరిపాలన

అధికారంలో వున్న పార్టీకి, దాని ప్రభుత్వానికి ఎన్ని మహత్తరాశయాలైనా వుండవచ్చు; ఎన్ని గొప్ప సిద్ధాంతాలైనా వుండవచ్చు; దేశ పురోభివృద్ధికి ఎన్ని మంచి ప్రణాళికలైనా రూపొందించవచ్చు

కాని, వాటిని అమలుచేసే పని కొద్ది మంది సభ్యులతో కూడిన ప్రభుతానిది కాదు; దాని క్రింద విస్తరించుకుని వుండే పరిపాలనా యంత్రాంగమే ఆ పని చేయాలి ఏ ప్రభుత్వమైనా పరిపాలనకు, తన ఆశయాల అమలుకు తన క్రింది అధికారులపైనే ఆధారపడుతుంది. ఆ అధికారులు తమ క్రింది ఉద్యోగులపై ఆధారపడతారు ఈ మొత్తం వ్యవస్థ సరియైనది కాకపోతే, ప్రభుత్వానికి ఎన్ని మంచి ఆశయాలున్నా ప్రయోజనం లేదు. అంతా బూడిదలో పోసిన పన్నీరై పోతుంది.

మనదేశంలో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జరిగినది సరిగా ఇదేనని పలువురు భావిస్తున్నారు. కాంగ్రెసు నిర్విరామంగా ఇరవై ఏళ్ళపాటు అధికారంలో వుంది. దేశసత్వరాభివృద్ధి కోసం మూడు ప్రణాళికలను కాంగ్రెసు ప్రభుత్వాలు అమలుజరిపాయి కొన్ని వేలకోట్ల రూపాయల ధనాన్ని వెచ్చించాయి సోషలిస్టు వ్యవస్థను స్థాపించడం, ప్రజల జీవన ప్రమాణాలను అభివృద్ధి చేయడం, వ్యవసాయ, పారిశ్రామికరంగంలో స్వయంసమృద్ధిని సాధించడం, సుపరిపాలనను నెలకొల్పడం, ప్రజలకు తమ శ్రేయస్సుకు తామే కర్తలమన్న విశ్వాసం కలిగించడం— ఇంకా ఎన్నో మంచి ఆశయాలతో కాంగ్రెసు దేశపరిపాలనను ప్రారంభించింది. కాని, ఈ ఆశయాలలో ఏ ఒక్కటీ ప్రజా బాహుళ్యానికి సంతృప్తికరంగా అమలు కాలేదు సరికదా, కాంగ్రెసు పట్ల ప్రజలలో పూర్వపు ఆదరం, అభిమానం సన్నగిలిపోయాయి.

ఇందుకు కారణం దాని సిద్ధాంతాలలో, విధానాలలో, ఆశయాలలో లోపం కాదు. వాటిని అమలుచేయడంలో అది ఆధారపడిన యంత్రాంగం కూడా ఒకకారణం. ఈ యంత్రాంగం మనకు బ్రిటిష్ ప్రభుత్వపు వారసత్వంగా లభించింది దాన్ని యథాతథంగా కాంగ్రెసు ప్రభుత్వాలు స్వీకరించాయి కడచిన ఇరవై ఏళ్లలో ఆ యంత్రాంగాన్ని విపరీతంగా పెంచివేయడమైతే జరిగింది కాని, దాని పద్ధతులను మాత్రం మార్చలేదు. మారిన పరిస్థితులకు, ముఖ్యంగా దేశాభివృద్ధికై జరుగుతున్న వినూత్న కృషికి అనుగుణంగా మార్చలేదు.

పరిపాలనా సంస్కరణల సంఘం కోసం మన సివిల్ సర్వీసు పద్ధతులను పరిశోధించిన నిపుణుల బృందంవారు ఈ పానిల్లో మొన్న పేర్కొన్నారు. అధికారులు ప్రజలకు ఏవిధంగా దూరంగా వుండిపోతున్నారో, అభివృద్ధికృషిలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనేట్టు చేయలేకపోతున్నారో, ప్రతిది నిబంధనల ప్రకారం చేయవలసిరావడం వల్ల నిర్ణయాలలో ఎంతెంత ఆలస్యం జరుగుతున్నదో, బంధు పక్షపాతం ఆశ్రిత పక్షపాతం ఎట్టి పాత్ర వహిస్తున్నాయో, ఇంకా పెక్కు విషయాలను ఆ బృందం నిర్మొగమాటంగా వెల్లడించింది.

పరిపాలనా యంత్రాంగంలో ఇట్టి లోపాలున్నాయని ప్రభుత్వానికి తెలియకపోలేదు. అందుచేతనే, వాటిని తొలగించే కృషికి తోడ్పడడానికే పరిపాలనా సంస్కరణల సంఘాన్ని నియమించడం జరిగింది. ఈసంఘం నివేదిక పూర్తిగా సిద్ధమైన నాడు మన పరిపాలనా యంత్రాంగాన్ని ప్రక్షాళన చేయడానికి అది మార్గదర్శకం కాగలదు అయితే, నివేదిక సిద్ధమైనంతలో పరిస్థితులుబాగుపడవు లోపాలను తొలగించడాని ప్రభుత్వం సాహసోపేతంగా నిర్ణయాలు గైకొనాలి. తమ ఆశయాలు అద్భుతమైనవని ప్రభుత్వం గొప్పలు చెప్పుకున్నంత మాత్రాన చాలదు. వాటిని అమలుచేయడానికి ముఖ్య సాధనమైన సివిల్ సర్వీసును క్షుణ్ణంగా సంస్కరించడానికి చిత్తశుద్ధితో ప్రయత్నించాలి.

నేడు పోలింగ్ జరుగనున్న

నాగర్‌కోయిల్ ఉపఎన్నిక తెరవెనుక విశేషాలు

నేడు జరుగనున్న నాగర్‌కోయిల్ పార్లమెంటరీ ఉపఎన్నికలో శ్రీ కామరాజ్ ఎన్నిక ఖాయమని రాజకీయ జ్యోతిష్కులు చెబుతున్నారు. ఎన్నికలలో జరిగే తారుమారులకు లోబడి. ఈ జోస్యం నిజం కావచ్చుననే అనిపిస్తున్నది. ఇండిపెండెంటు కూడా వున్నప్పటికీ ఈ పోటీ ప్రధానంగా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కామరాజ్‌కు, డి. ఎమ్. కె. నాయకత్వానగల కాంగ్రెసేతర పక్షాలన్నీ కలిసి నిర్ణయించిన డాక్టర్ మత్తయాస్‌కు జరుగుతున్నదనే చెప్పాలి. మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ అలీ నిజానికి ఒక పోటీదారు కింద లెక్క కాదు. అయన పోటీచేయడం కాంగ్రెసేతరపక్షాల మధ్యగల చీలికకై నిదర్శనం. డాక్టర్ మత్తయాస్ మొదట స్వతంత్రపార్టీ అభ్యర్థిగా బరిలదిగినా తరువాత మారిపోయిన పరిస్థితులకు తగినట్టు ఆయన తనపార్టీ చిహ్నాన్నికూడా మార్చారు. కిందటి ఎన్నికలలో ఆయన కాంగ్రెసు అభ్యర్థి శ్రీ నేశమణిపై స్వతంత్ర పార్టీ అభ్యర్థిగా పోటీచేసి 60 వేల ఓటతేడాతో ఓడిపోయారు. శ్రీ మత్తయాస్ నాగర్‌కోయిల్‌లో ప్రముఖ వైద్యులు, ఈయన కూడా నాడారు కులస్థుడు, క్రైస్తవుడు. ఈ నియోజకవర్గంలో నాడార్లు మొత్తం ఓటర్లలో మూడింట రెండువంతులకు పైగా వున్నారు.

శ్రీ కామరాజ్‌కు హిందూనాడార్లలోను, క్రైస్తవ నాడార్లలోను మంచి పలుకుబడి వుంది. కిందటి జనరల్ ఎన్నికలలో ఈ పార్లమెంటరీ నియోజకవర్గంలో వున్న ఆరు అసెంబ్లీ సీటులోను డి ఎం.కె ఒకే ఒక సీటు గెలుచుకున్నది, మిగిలిన అయిదు కాంగ్రెసు గెలుచుకున్నది, ఈ నియోజకవర్గం ఎప్పుడూ కాంగ్రెసుదే.

మార్క్సిస్టుల మారు పొయ్యి

మార్క్సిస్టు కమ్యూనిస్టులు ఈ నియోజకవర్గంలో స్వతంత్ర పార్టీ అభ్యర్థిని బలపరచడానికి అంగీకరించలేదు. డి. ఎం. కె. తన సొంత అభ్యర్థిని నిలబెట్టాలని వారు ఆ పార్టీపై విపరీతమైన ఒత్తిడి తీసుకువచ్చారు, స్వతంత్రపార్టీ అభ్యర్థిని బలపరచడానికి అంగీకరించక, మార్క్సిస్టులు అలీ అనే అభ్యర్థిని నిలబెట్టారు. ఈయన కిందటి ఎన్నికలలో ఎమ్మెనాభిపురం అసెంబ్లీ నియోజకవర్గంలో ఓడిపోయాడు.

శ్రీ కామరాజ్ ఎంతో ఆలోచించి, ఎన్నోసార్లు ఈ నియోజకవర్గంలో పర్యటించిగాని నిలబడలేదు. ఆయన బయటి ప్రాంతాలనుంచి కాంగ్రెసువాదులు వచ్చి తన ఎన్నికల ప్రచారంలో పాల్గొనకుండా జాగ్రత్తపడ్డాడు. ఆయన బహిరంగ సభలపై ఎక్కువగా ఆధారపడలేదు, శ్రీకామరాజ్ ఇంటింటికీ తిరిగి ఓటుప్రచారంచేశారు. దావివల్ల నేతనకు హెచ్చుప్రయోజనం చేకూరగలదని ఆయన భావించాడు.

అన్నాదురైపై ఖరి

పరిస్థితులు అనుకూలంగా లేకపోయినా, డి. ఎమ్. కె. అనవసరంగా కంగారు పడలేదు. అది ఎన్నికల ప్రచారోద్యమాన్ని తీవ్రంగా కొనసాగించింది. ఈ ఎన్నికలో డి.ఎమ్.కె. తలదూర్చకుండా, దాన్ని కాంగ్రెసు, స్వతంత్రపార్టీలకే వదలిపెడదం మంచిదని శ్రీ అన్నాదురై నాయకత్వాన డి. ఎమ్. కె. లోని ఒక వర్గం భావిస్తున్నది. ఈ నియోజకవర్గం చాలా కాలంగా కాంగ్రెసుదని, డి. ఎమ్. కె. దీనిలో ఎన్నడూ బలాన్ని పుంజుకోలేకపోయిందనివీరు అంటున్నారు. ఈ పరిస్థితులలో ఈ ఎన్నికలలో డి. ఎమ్. కె. తలదూర్చడం రాజకీయంగా పెద్ద తప్పిదం కాగలదని, ఇందువల్ల డి. ఎమ్. కె. నాయకత్వాన గల కాంగ్రెసేతర ఐక్యసంఘటనలోని చీలికలు మరింత పెద్దవి కాగలవని వారు సూచిస్తున్నారు.

శ్రీ

వి. రామరత్నం

ఈ సీటు కాంగ్రెసుకు పోయినంతమాత్రాన రాష్ట్రంలో అధికార పక్షమయిన డి. ఎమ్. కె. కు వచ్చిన ప్రమాదం లేదని వీరి అభిప్రాయం. అలాకాక, ఈ ఎన్నికలో డి.ఎమ్.కె తనకన్న స్వతంత్రపార్టీ అభ్యర్థిని సమర్థిస్తే, అందువల్ల కమ్యూనిస్టులను డి.ఎమ్.కె. కు శత్రువులను చేసుకొనడమే కాగలదని, తత్ఫలితంగా ఐక్య సంఘటనలో వామపక్ష శక్తులకు అసంతృప్తి కలిగించినట్టు కాగలదని వీరి అభిప్రాయం.

కరుణానిధి వర్గం అభిప్రాయం

కాని, వల్లిక్ వర్క్స్‌మంత్రి శ్రీ కరుణానిధినాయకత్వంలో వున్న బలీయమైన డి. ఎమ్. కె. వర్గం ఈ ఎన్నికలో కాంగ్రెసు విజయం పొందుతుందనే అభిప్రాయాన్ని సహించలేకపోతున్నది. స్వతంత్రపార్టీ అభ్యర్థి విజయం పట్లకంటె కామరాజ్ ఓటమి పట్ల ఈ వర్గాలలో హెచ్చు ఆసక్తివుంది. ఈ ఎన్నికలో కామరాజ్ గెలవడం డి.ఎమ్.కె.కు మంచిదికాదని కొబట్టి ఈ నియోజకవర్గాన్ని కిందటి ఎన్నికలలోనే స్వతంత్రపార్టీకి వదలిపెట్టాము కాబట్టి ఇప్పుడు కూడా దాని జోలికి పోకుండా వుండాలన్నపై భారీ శేఖరస్కరం కాదని శ్రీ కరుణానిధి అభిప్రాయం. నాగర్‌కోయిల్ ఉప ఎన్నికలో విజయం ద్వారా కాంగ్రెసు దర్బార్‌లో తిరిగి పలుకుబడి సంపాదించాలని శ్రీ కామరాజ్ యత్నిస్తున్నారని, ఈ ఎన్నికలో విజయం పొందితే జనరల్ ఎన్నికలలో ఓడమికి పూర్వం కాంగ్రెసులో ఆయనకు గల కీలక స్థానం తిరిగి లభించగలదని, తమిళనాడులో డి. ఎం. కె. పతనానికి శ్రీ కామరాజ్ చేస్తున్న ప్రయత్నానికి ఇది నాంది కాగలదని శ్రీ కరుణానిధి వర్గం ఆందోళన. డి.ఎం.కె. లో చాలామంది అభిప్రాయం కూడా ఇదే. అందువల్ల, ఈ ఎన్నికలో డి. ఎం. కె. తటస్థంగా వుండాలన్న శ్రీ అన్నాదురైపై ఖరిపట్ల తమ విచారాన్ని వీరు వ్యక్తం చేస్తున్నారు. ఈ ఎన్నికను కేవలం కాంగ్రెసు, స్వతంత్ర పార్టీల వ్యవహారంగా పరిగణించడం అత్యాహత్యా సదృశం కాగలదని వీరి అభిప్రాయం.

ఈ ఎన్నికలో డి. ఎం. కె. భవిష్యత్తు యిమిడి వున్నదని, అందువల్ల కాంగ్రెసుకు ఏ విధమైన అవకాశ మివ్వరాదని వీరి వుద్దేశం.

కమ్యూనిస్టులపై అన్నాదురై అనుచరుల ఆగ్రహం

పోతే, డి ఎమ్.కె.కు, అతివాద కమ్యూనిస్టులకు ఈ ఎన్నికతో బాగా చెడింది. వేరే అభ్యర్థిని పెడవలదని డి. ఎమ్.కె, ఎంతగా విజ్ఞప్తి చేసినా వారు వినలేదు. అలాగే కమ్యూనిస్టులతో జాతీ పేరో తేల్చుకోవలసిన సమయం ఆసన్నమైందని ఒక్క అన్నాదురై తప్ప మంత్రివర్గంలోని ఆయన సహచరు లందరు భావిస్తున్నారు. నాగర్‌కోయిల్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం చేసేరాగానే మంత్రి శ్రీ నెడుంజెళియన్ ఈ అభిప్రాయాన్నే వ్యక్తం చేశారు. నాగర్‌కోయిల్ ఉపఎన్నికఫలితం వెలువడిన తరువాత వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో అతివాద కమ్యూనిస్టులతో కలిసి పోటీ చేయడంలోని ఔచిత్యంపై డి. ఎం. కె. వర్గాలలో తీవ్రమైన చర్చలు జరగవచ్చు.

అతివాద కమ్యూనిస్టులపట్ల డి, ఎం. కె. ప్రభుత్వం మెతకదనంలో వ్యవహరించడంవల్ల తూత్తుకుండాపూర్ జిల్లాలో భూస్వాములు, వ్యవసాయ కూలీల సంబంధాలు బెడిశాయి. 42 మంది రైతులు. వీరిలో హెచ్చుమంది హరిజనులు. సజీవంగా దహనమైన దుర్ఘటన డి. ఎం, కె. ను నేటి ఉపఎన్నికలో దెబ్బతీస్తుందనడంలో సందేహంలేదు.

ఈ సంఘటన కాంగ్రెసుకు, కమ్యూనిస్టులకు కూడా బాగా పనియోగిస్తుంది. కాగా, గత జనరల్ ఎన్నికలలో కాంగ్రెసును ఓడించిన ఐక్యసంఘటన విచ్ఛిత్తి ఇప్పుడు అనివార్యంగా కానవస్తున్నది. ఈ పరిస్థితి డి.ఎమ్. కె. కు అననుకూలమైన సమయంలో ఏర్పడింది. దీనివల్ల కమ్యూనిస్టులతోపొత్తు పనికిరాదన్న మంత్రి కరుణానిధి వాదానికి బలం ఏర్పడుతున్నది. తమిళనాడులో ఏ ఎన్నికలు జరిగినా విద్యాం పరపరా పరిస్థితి ప్రభావం వాటిపై పడుతుంది. ఇప్పుడు విద్యాం చాలా ప్రియంగా వున్నాయి. సరిగా లభించడంలేదు. ఈ స్థితి స్వతంత్ర పార్టీ అభ్యర్థికి వ్యతిరేకం కాగలదనడంలో సందేహం లేదు.

ఈ పరిస్థితులన్నింటిని దృష్టిలో పెట్టుకుంటే డి.ఎం.కె. బలపడుతున్న స్వతంత్ర పార్టీ (ఇండిపెండెంట్) అభ్యర్థి గెలిచే అవకాశాలు చాలా తక్కువగా కానవస్తున్నాయి. కాని, కామరాజ్ ఆగర్భ శత్రువైన రాజాజీ మాత్రం స్వతంత్రపార్టీ అభ్యర్థివిజయంకోసం తన 'చాణక్య నీతి'ని శక్తులా వుపయోగిస్తున్నారు.

కలకత్తాలో నేపాలీ వస్తువుల రవాణా నిలుపుదల

వెంటనే సరకు విడుదలకు ఖట్మండూ వర్తకుల విజ్ఞప్తి

ఖట్మండూ, జనవరి 7— కలకత్తా కస్టమ్సు అధికారులచే రవాణా నిలుపుదల చేయబడిన దాదాపు రెండుకోట్ల రూపాయల విలువగల వస్తువులను వెంటనే విడుదల చేయాలని విన్న నేపాలీస్ వాణిజ్య, పారిశ్రామిక మండలుల సమాఖ్య కోరింది.

నేపాల్ ప్రభుత్వానికి చెందిన ఏ శాఖా నుంచి తమకు విదేశ మారకద్రవ్యం లభించిందో తెలియజేయాలని నేపాల్ వర్తకులను కలకత్తారేవు అధికారులు కోరిస్తున్నట్టు తెలుస్తున్నది.

ఇండో–నేపాల్ వాణిజ్యం ఒప్పందం ప్రకారం ఉభయదేశాలలో ఏదైనా మూడవ దేశం నుంచి వస్తువులను దిగుమతి చేసుకొన్నప్పుడు స్వీయ విదేశీయ ద్రవ్య మారకం విధులను వినియోగించవలసి వుంటుంది. యంత్రాల విడిభాగాలను, పరిశ్రమలకు కావలసిన ముడి వస్తువులను మాత్రం విదేశపు పెట్టుబడితో దిగుమతి చేసుకొనవచ్చు. అయితే, మూడవ దేశాలకి చెందినవారి నుంచి విదేశమారక ద్రవ్యాన్ని పొంది ప్రతిపదికపై ఏ పక్షం దిగుమతి లైసెన్సును మంజూరు చేయరాదు.

నేపాలీ వస్తువుల రవాణాను ఆటంకం కలిగించిన విషయాన్ని ఇక్కడ భారత రాయబారి కార్యాలయం దృష్టికి కూడా నేపాల్ ప్రభుత్వం తీసికొనివచ్చినట్టు తెలుస్తున్నది.

ఇండియా, సింహళ దేశాల మధ్య ఆర్థిక సహకారం

త్వరలోసంయుక్త సంఘం ప్రథమ సమావేశం

న్యూఢిల్లీ జనవరి 7 — ఆర్థిక సహకారం విషయమై ఏర్పడిన ఇండో. సీలోన్ సంయుక్త సంఘం ప్రథమ సమావేశం కొలంబోలో ఈ నెల 24వ తేదీ ప్రారంభమవుతుంది.

భారతీయ ప్రతినిధి వర్గానికి వాణిజ్య శాఖమంత్రి శ్రీ దినేశ్‌సింగ్ నాయకత్వం వహిస్తారు. ఈ ప్రతినిధివర్గంలో వాణిజ్య శాఖ కార్యదర్శి శ్రీ కె. బి. లాల్ కూడా వుంటారు.

ఉభయ దేశాలమధ్య వాణిజ్యాన్ని విస్తృతపరచడం పారిశ్రామిక సహకారం అభివృద్ధిపరచడం వంటి అంశాలను సమావేశంలో చర్చిస్తారు.

పోర్కులు లాగని ధ్వజం

ఇరాన్ రాణి

ప్రస్తుతం మన దేశంలో ఇరాన్ రాజుతో పాటు వర్ధిస్తున్న రాణి షాబానో ఫారాది బా బహవీ ప్రత్యేకత ఆమె ఇరాన్ చక్రవర్తిని కాదడమే కాదు—ఆమె ప్రపంచ సుందరీ మణులలో ఒకరుగా పేరెన్నికగన్నది.

ఫారా ఇరాన్‌లో ఒక సైనికాధికారి కుమార్తె. ఇరాన్‌లోని కులీన వంశం బాలికలు పారిస్‌లో చదవడం సంప్రదాయం.

ఫారా కూడా పారిస్‌లో చదువుకున్నది. పారిస్‌లో విద్యాభ్యాసం చేస్తున్నప్పుడే ఆమె పారిస్‌లోని సుందరీమణులలో ఒకరుగా గుర్తించబడింది. శోభాలంకరణలో ఆమెకు చాలా ప్రావీణ్యం తెలుసునట. ఫారాకు క్రికెట్, హాకీలంటే యిష్టం.

ఇరాన్ షాకు లోగడ రెండు వివాహాలైనాయి. అయితే, సింహాసనానికి వారసుడు జన్మించనందువల్ల ఆయన ఆందోళన చెంది, రెండవ భార్య సొరయాకుకూడా విడాకు లివ్వాలని ఆలోచిస్తున్న సమయంలో ఫారా ఆయనకు పరిచయం చేయబడింది. ఆమె తన అంతస్తుకు, అభిరుచికి అనుగుణంగా వున్నదని భావించిన షా సొరయాకు విడాకులిచ్చి ఫారాను 1959 డిసెంబరులో వివాహం చేసుకున్నాడు. అప్పటికి ఫారా వయస్సు 21 సంవత్సరాలు. వివాహమైన పది మాసాలకు ఇరాన్ సింహాసనానికి వారసుడు జన్మించాడు. అప్పుడు షా ఆమెకు షా బానో (చక్రవర్తిని) అన్న బిరుదును యిచ్చారు.

ఇరాన్ షా బానోకు శిల్ప కళ బాగా తెలుసు. ఆమె పారిస్‌లో వున్నప్పుడు ఈ కళ అభ్యసించేసింది. ఇరాన్ రాజు అమలుపరచిన ఆర్థిక, సాంఘిక సంస్కరణల పట్ల కూడా ఆమె శ్రద్ధాసక్తులను ప్రదర్శించింది. "నేను చక్రవర్తినిగా కంటె షా సతీమణిగానే నన్ను నేను పరిగణించుకుంటా"నని తనకు చక్రవర్తిని బిరుదు ప్రసాదించినప్పుడు ఆమె అన్నది.

ఫారా 1938 లో జన్మించింది.

—టి

ఇంజనీరింగ్ పరిశ్రమల ఉత్పత్తులకై ఇటీవల సర్వే జరిపి సమర్పించిన నివేదికలో ఉత్పత్తులలో ఏర్పడిన మాంద్యం దృష్ట్యా ఉత్పత్తులలో సమన్వయ పూరితమైన విధానం అవసరమని సూచించబడినట్టు కలకత్తా వార్త.

చైనా, పాకిస్తాన్‌లతో ఇండియా చర్చలు

అవి భారత భూభాగంనుంచి వైదొలగినప్పుడే సాధ్యమని శ్రీ బాజ్‌పాయ్ వ్యాఖ్య

హజారీబాగ్ జనవరి 7 — "తాము ఆక్రమించుకున్న భారతీయ భూభాగాల నుంచి చైనా, పాకిస్తాన్ దేశాలు ముందు వైదొలగాలి. అప్పుడు మాత్రమే వారితో ఇండియా చర్చలు ప్రారంభించవలసి వున్నది" అని జనసంఘ్ అధ్యక్షులు శ్రీ అతల్ బిహారీ బాజ్‌పాయ్ ఇక్కడ అన్నారు.

ఇక్కడ ఒక ఎన్నికల సభలో ప్రసంగిస్తున్న శ్రీ బాజ్‌పాయ్, భారతదేశం గౌరవ ప్రతులకు భంగంకలగని పక్షంలో చైనాతో సంప్రతింపులకు తాను సిద్ధమేనని శ్రీమతి గాంధి చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ ఈ వివరాలు చెప్పారు.

ఇండియా విషయంలో చైనా, పాకిస్తాన్ దేశాల విధానాలలో ఏమాత్రం మార్పు లేనప్పుడు శ్రీమతి ఇందిరా గాంధి ఇట్టి ప్రకటన చేయవలసిన అవసరమేమిటో తనకర్థంకావడం లేదని అయన అన్నాడు.

జనసంఘ్, ఆర్. ఎస్. ఎస్.ల గురించి శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ చేసిన ప్రకటనకు ఆయన తీవ్ర అభ్యంతరం చెప్పారు. జనసంఘ్ రాజకీయ పార్టీఅని, ఆర్. ఎస్. ఎస్. సాంస్కృతికసంస్థ అని వాటిపై ఎవరి అజమాయిషీలేదని అయన అన్నారు.

కరవు సహాయక కార్యక్రమాల క్రింద కేటాయించిన మొత్తం నిధులలో మూడింట 26వంతు కరవు శాశ్వతనిష్కారానికి ఖర్చు పెట్టవలసిందని రాజస్థాన్ సంయుక్త సోషలిస్టు పార్టీ కేంద్ర రాజస్థాన్ ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసిందని జైపూర్ వార్త.

పారిశ్రామిక శిక్షణ సంస్థలలో బోధన

మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి వివరణ

నెల్లూరు, జనవరి 7— కొత్త పారిశ్రామిక శిక్షణ సంస్థలు ప్రారంభించడానికి బదులు ప్రస్తుతం వున్నవాటిలోనే వివిధ రంగాలలో శిక్షణ ఇవ్వడం లక్ష్యమని, ఇందు నిమిత్తం ఇతర రాష్ట్రాలకు అధికార బృందాన్ని పంపి వారి నివేదికల ప్రాతిపదికగా భావికార్యక్రమం రూపొందిస్తామని శ్రామిక మంత్రి శ్రీ కె. వి నారాయణరెడ్డి ఇక్కడ తెలియజేశారు.

మంత్రి శ్రీ కె వి, నారాయణరెడ్డి, శాసనసభ్యులు శ్రీయుతులు బెజవాడ పాపిరెడ్డి, నెల్లూరు రామచంద్రారెడ్డి, దనెంకుల నరసింహం, వేమారెడ్డి, వెంకురెడ్డి స్వర్ణవేమయ్య, ఉపాధికల్పన శిక్షణశాఖ డైరెక్టర్ శ్రీ సి. డి. కురేషి, జాయింట్ డైరెక్టర్ శ్రీ కె. రామారావు, శ్రీ గోపాల కృష్ణయాచేంద్ర తదితర అధికారులు, అనధికార సభ్యులు స్థానిక పారిశ్రామిక శిక్షణ సంస్థను మొన్న సందర్శించారు.

శిక్షణ సంస్థ ప్రిన్సిపాల్ శ్రీ కె. సుబ్రహ్మణ్యరెడ్డి సంస్థ వివిధ శాఖలలో జరుగుతున్న పనిని మంత్రి తదితరులకు వివరించారు.

శిక్షణ గరపడంలో అధికారులు పర్యవర్తిస్తున్న కృషిని మంత్రి ప్రశంసించారు.

ఈ సందర్భంగా సంస్థ నిబ్బందివి, శిక్షణ పొందేవారిని ఉద్దేశించి ప్రసంగిస్తూ, సాంకేతిక విషయాలు కొరతవల్ల ప్రథమ పంచవర్ష ప్రణాళిక నిర్వహణలో ఇబ్బందులు ఎదుర్కొనవలసి వచ్చినదని, అయితే ద్వితీయప్రణాళికాకాలంలో కేంద్రప్రభుత్వం రాష్ట్రాల సహకారంతో పారిశ్రామిక శిక్షణ సంస్థల పథకాన్ని రూపొందించడం జరిగిందని శ్రామిక మంత్రి తెలియజేశారు.

ప్రస్తుతం ప్రతి జిల్లాలో ఈ సంస్థలు వున్నాయని, నెల్లూరు జిల్లాలో రెండు, (నెల్లూరు, చెంకటగిరి వద్ద) వున్నాయని చెబుతూ తదుత్తర ప్రణాళికలో కొత్తవాటిని ప్రారంభించడానికి బదులు ప్రస్తుతంవున్న వాటిలోనే వివిధరంగాలలో శిక్షణ ఇవ్వడం లక్ష్యమని, ఇందు నిమిత్తం పంజాబ్, తదితర రాష్ట్రాలకు అధికారులబృందాన్ని పంపి వారి నివేదికల ప్రాతిపదికగా భావికార్యక్రమాన్ని రూపొందిస్తారని శ్రీ కె. వి, నారాయణరెడ్డి వివరించారు.

విజయవంతంగా శిక్షణ పొందినవారికి ఉద్యోగాలు లభ్యమవడంలో ఇబ్బంది లేదని, అట్టి వారిలో కొందరికి వారు శిక్షణ పొందిన రంగాలలో పరిశ్రమల స్థాపనకు ఆర్థిక సహాయం సమకూర్చే ప్రతిపాదన పరిశీలనలో వున్నదని ఆయన చెప్పారు.

శిక్షణ, ఉపాధికల్పన శాఖ డైరెక్టర్ శ్రీ కురేషీ ప్రసంగిస్తూ ఈ సంస్థలలో ఇస్తున్న శిక్షణపట్ల తాను సంతృప్తి చెందానని, అయితే ఉప

కమ్యూనిస్టు, కమ్యూనల్ పార్టీల అరాజక చర్యలు

కలకత్తా సభలో శ్రీ నిజలింగప్ప విమర్శ

కలకత్తా, జనవరి 7—

దేశంలో అరాజకం, గందరగోళం సృష్టిస్తున్నాయని, భారత ప్రజాస్వామ్యపు సెక్యులర్ స్వభావాన్ని భగ్నం చేస్తున్నాయని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప నిన్న ఇక్కడ మాట్లాడుతూ కమ్యూనిస్టు, కమ్యూనల్ పార్టీలను విమర్శించారు.

ఇక్కడ బహిరంగసభలో ప్రసంగిస్తూ, కమ్యూనిస్టులు ముఖ్యంగా చైనావట్ల ఓత్సాహం కలవారు అనేక రాష్ట్రాలలో దోపిళ్ళు; హత్యలు కొనసాగిస్తున్నారనికూడా ఆయన చెప్పారు.

జనసంఘం, ముస్లింలీగ్, అకాలీదళ్ పార్టీలు సెక్యులర్ సూత్రాలను అలక్ష్యం చేసి, ఓటర్లలో మతతత్వాన్ని రెచ్చగొడుతున్నాయని శ్రీ నిజలింగప్ప చెప్పారు.

కమ్యూనిస్టులు బ్రిటిష్‌వారి మాదిరిగా విభజించి పాలించే విధానం అనుసరిస్తున్నారని, కేరళలోను, ఆంధ్రలోను గ్రామంలోని ఒక మురాపై మరియొక ముతాను రెచ్చగొట్టడంమూలంగా అనేకమంది మృతికి కారణమౌతున్నారని, హిందువులను, ముస్లింలను ఒకరిపై నొకరిని రెచ్చగొడుతున్నారని శ్రీ నిజలింగప్ప చెప్పారు.

చైనా, పాకిస్తాన్ దేశాల విషయం ప్రస్తావించి, శత్రువు లిద్దరూ దేశ సరిహద్దులవద్ద పొంచిఉన్నారని ఆయన చెప్పారు. మావో సేటుంగ్ నాయకత్వాన చైనా ప్రజలు బానిసలు చేయబడ్డారని, వారికి ప్రాథమిక హక్కులుకూడా లేవని, చివరకు ప్రైవేటు జీవితంలో కూడా "మావో ఆలోచన" ప్రకారం నని చేయవలసి వుందని, అటువంటి కమ్యూనిస్టుల పాలనలో భారత ప్రజల అవసరాలు తీరతాయని భావిస్తున్నారా? అని శ్రీ నిజలింగప్ప ప్రశ్నించారు.

1965లో గుణపాఠం నేర్చుకొన్న పాకిస్తాన్ తిరిగి అటువంటి ప్రయోగం చేయదానికి ప్రయత్నించదని, భావిస్తున్నానని ఆయన చెప్పారు.

కమ్యూనిస్టుల దుర్మార్గాలను యిప్పుడు భారతీయులు ఎదుర్కొంటున్నారని, భారత స్వాతంత్ర్యం కోసం నని చేయకపోగా, స్వాతంత్ర్య పోరాటం సమయంలో దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా వారు నని చేశారని కాంగ్రెస్ అధ్యక్షులు చెప్పారు.

అనేక పార్టీల "కిచిడి" ప్రభుత్వాల విషయం ప్రస్తావించి, సామాన్య ప్రజల క్షేమం కోసం ఆ ప్రభుత్వాలు ఎన్న దూరదృష్టి చేయలేదని, పైగా ఆ ప్రభుత్వాలలోని భాగస్వాములైన పార్టీలు వేటికవి తమ పార్టీని బలపర్చుకోవడానికి ప్రయత్నించాయని ఆయన విమర్శించారు.

రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో కాంగ్రెసు తన అభ్యర్థులను నిలబెట్టిందని స్థిరమైన ప్రభుత్వాన్ని కాంగ్రెసు ఒక్కటే ఏర్పాటు చేయగలదని ఆయన చెప్పారు.

పథకు అధ్యక్షత వహించిన పశ్చిమ బెంగాల్ రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పి. సి. సుందర్ ప్రసంగిస్తూ, రాజ్యాంగాన్ని సవరించడం ద్వారాగాని లేక రాజ్యాంగం ద్వారా గాని పార్టీల మార్పిళ్ళు అరికట్టేందుకు ప్రభుత్వం పూనుకోవలసి వుందని చెప్పారు. ఎన్ని సార్లు మంత్రి పార్టీని మార్చినట్టయితే, అతను ఎన్నికైన నియోజక వర్గంలో కొత్త ఎన్నికలు జరపాలని ఆయన సూచించారు.

ఎన్నికలసభలో జరుగుతున్న దౌర్జన్య చర్యలచు రాష్ట్ర కాంగ్రెసు నాయకుడు శ్రీ అతుల్యఘోష్ తీవ్రంగా ఖండించారు. వాక్ స్వాతంత్ర్యంగల ప్రజాస్వామిక దేశంలో ప్రతివారికి తమ అభిప్రాయం స్వేచ్ఛగా చెప్పుకునే హక్కు వుందని కూడా ఆయన అన్నారు.

38500 స్కూటర్ పైర్లు దిగుమతి

కేంద్రప్రభుత్వం నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 7— ముప్పై ఎనిమిదివేల అయిదువందల స్కూటర్ పైర్లను వెంటనే దిగుమతి చేసుకొనడానికి ప్రభుత్వం నిర్ణయించింది. వీటిలో ఏడు వేల మూడు చక్రాల బండ్ల పైరు వుంటాయి.

ఇరవై ఒక్క వేల అయిదు వందల మోటారు సైకిల్ పైర్లు దిగుమతికి పర్మిట్ ఇవ్వడానికి కూడా ప్రభుత్వం నిర్ణయించింది.

పారిశ్రామికాభివృద్ధి మంత్రిత్వ శాఖ దేశంలో అవసరమైన పైర్లను అందజేసి అందులో దేశంలో ఉత్పత్తి అయ్యే వాటిని గణనలోకి తీసుకొని ప్రభుత్వం ఈ నిర్ణయాలు చేసింది.

ట్రాక్టర్ పైర్ల దిగుమతికి అహార మంత్రిత్వ శాఖ అవసరమైన విదేశీమారక ద్రవ్యం అనుమతి యిస్తుంది.

కేరళలో ముస్లిం జిల్లా ఏర్పాటు

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప వ్యతిరేకత

కలకత్తా, జనవరి 7— కేరళలో ముస్లిం మెజారిటీ జిల్లా ఏర్పాటువట్ల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎస్. నిజలింగప్ప నిన్న ఇక్కడ తమ విచారాన్ని వ్యక్తపరిచారు.

ఇక్కడ బహిరంగసభలో ప్రసంగిస్తూ, నూతన జిల్లా ఏర్పాటువట్ల వ్యక్తిగతంగా తాను వ్యతిరేకిని కానప్పటికీ, మత ప్రాతిపదికపై జిల్లా ఏర్పాటు చేయడంలోని "మోసపు మన స్తత్వాన్ని" విమర్శించకుండా వుండలేనని ఆయన చెప్పారు.

దేశంలో అధ్యక్షతపై న, వివిధ మతాల మధ్య విభేదాలపై న కమ్యూనిస్టులు బ్రతుకుతారని, అటువంటి జిల్లా ఏర్పాటు చేయడం వారికి తోడ్పడుతుందని నిజలింగప్ప చెప్పారు.

"కాంగ్రెస్ సత్యాగ్రహం చూసి ఆందోళన చెందడం లేదు"

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి గోవిందనారాయణసింగ్ ప్రకటన

భోపాల్, జనవరి 7— ఈ నెల 28 నుంచి మాజీ ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా ప్రారంభించనున్న రాష్ట్ర వ్యాపిత సత్యాగ్రహం తనకు ఆందోళన కలిగించడం లేదని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ గోవిందనారాయణ్‌సింగ్ నేడిక్కడ వెల్లడించారు.

పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ ఎస్. వి. డి మంత్రివర్గం సుస్థిరమైనదని దానిని కాంగ్రెసు సత్యాగ్రహం ఏమీ చేయజాలదని అన్నారు.

రత్లాం సంఘటనలపై వ్యాఖ్యానిస్తూ శ్రీ సింగ్ రౌడీమూకల విషయంలో ప్రభుత్వం దృఢవైఖరి నవలంబించగలదని పేర్కొన్నారు.

"శాంతియుతంగా మధ్యంతర ఎన్నికలు"

సభ్యిమ బెంగాల్ గవర్నర్ శ్రీ ధర్మవీర ఆశాభావం

కలకత్తా, జనవరి 7— రాష్ట్రంలో మధ్యంతర ఎన్నికలు 'శాంతియుతం" గా జరుగుతాయని ఎస్పిమ బెంగాల్ గవర్నరు శ్రీ ధర్మవీర నిన్న ఇక్కడ తన ఆశాభావం వ్యక్తంచేశారు.

ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ పోలింగ్ సమయంలో పెద్ద ఇబ్బంది కలుగుతుందని తాను భావించడం లేదని ఆయన చెప్పారు.

ఫిబ్రవరి 9వ తేదీన జరిగే ఎన్నికలకు ఏర్పాట్లు నిర్ణయించిన ప్రకారం, సంతృప్తికరంగా జరుగుతున్నాయని శ్రీ ధర్మవీర చెప్పారు.

రాష్ట్రంలో మత కల్లోలాలు జరగవచ్చునన్న పుకార్లను హోం శాఖ ప్రతినిధి ఒకరు నిన్న ఖండించారు. రాష్ట్రంలో ప్రస్తుతం మత ఉద్రిక్తత ఉన్నట్టు సమాచారం ఏదీ ప్రభుత్వానికి అందలేదని కూడా ఆ ప్రతినిధి చెప్పారు.

శాంతియుతంగా ఎన్నికలు జరిగేందుకు విధానాలను, ఎద్దతులను గురించి రాజకీయ పార్టీల ప్రతినిధులతో జనవరి తొమ్మిదవ తేదీన చర్చలు జరుపుతానని రాష్ట్ర ప్రధాన ఎన్నికాధికారి శ్రీ ఎస్. కె. ముఖర్జీ నిన్న ఇక్కడ తెలియజేశారు.

స్వప్రయోజనాల కోసం పార్టీలు మార్చే పద్ధతి

హోం మంత్రి వై. బి. చావన్ ఖండన

పూర్ణియా, జనవరి 7—

స్వప్రయోజనాల కోసం శాసనసభ్యులు పార్టీలు మార్చే విధానాన్ని కేంద్ర హోం మంత్రి శ్రీ వై. బి. చావన్ నేడిక్కడ గర్హించారు.

కాంగ్రెసు పార్టీ నుంచి చీలిపోయినందుకు లోక్ క్రాంతికి కాంగ్రెసునాయకుడు, బీహారు మాజీ ముఖ్యమంత్రి శ్రీ బోలా ఎల్నాన్ కొత్త నైతిక ప్రవర్తనను శ్రీ చావన్ తీవ్రంగా విమర్శించారు.

ఇక్కడ నిన్న సాయంత్రం జరిగిన బహిరంగసభలో ఒక బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు.

కె. బి సాహే మంత్రి వర్గంలో తనను మంత్రి చేయలేదు కనుక ఇతర విషయాలలో తన స్వప్రయోజనాలకు దెబ్బతగిలినది కనుక శ్రీ కొత్త కాంగ్రెస్ పార్టీనుంచి చీలిపోయి, తాను అప్పటి వరకు వున్న మాతృసంస్థను విట్టాడని శ్రీ చావన్ అరోపించారు.

"శాసనసభ్యులు పార్టీలు మారడం దేశ సమైక్యతకు విరుద్ధం; దేశభద్రతకు హానికరం. స్వర్గీయ విన్‌స్టన్ చర్చిల్ పెక్కుసార్లు పార్టీ మారిన మాట నిజం కావచ్చు. అయితే ఆయన ఆ పని స్వప్రయోజనాలకోసం చేయలేదు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా చేశారు." అని ఆయన వివరించారు.

"యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వాలు సమర్థవంతంగా రిపాలించలేవు. అందులో వున్న పార్టీలు విభిన్న సిద్ధాంతాలు కలవి వేర్వేరు ప్రవృత్తులతో పనిచేస్తూ వుండడం మూలంగా అవి కలసికట్టుగా పనిచేయజాలవు. కాంగ్రెస్ ప్రభుత్వం 20 ఏళ్ళు విశ్విష్టంగా పాలించగలిగింది, ఏ ఒక్క యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం కూడా రెండు సంవత్సరాలు పూర్తిగా నిలవలేక పోయినది "అని శ్రీ చావన్ పేర్కొన్నారు.

'నాయకులు ఒకటి రెండు తప్పులు చేసినప్పటికి కాంగ్రెస్ మూల విధానాలు బలమైనవి. కాంగ్రెస్ పాలనలో వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో తగిన అభివృద్ధి జరిగింది. అందువల్లనే ఒకటి, రెండు చోట్ల విపలం చెందినప్పటికి కాంగ్రెసును పేలెతి చూపలేం" అని ఆయన అన్నారు.

పూర్ణియా కళాశాల స్టేడియంకు శ్రీచావన్ ప్రారంభోత్సవం చేశారు.

చైనీస్ ఎంబసీ ముందు ప్రదర్శనలు

చిన్న సంఘటన అని విదేశాంగశాఖ ప్రతినిధి వ్యాఖ్య

న్యూఢిల్లీ, జనవరి 7— చైనీస్ ఎంబసీ ముందు గతవారం జరిగిన టిబెటన్ల ప్రదర్శన చాల చిన్న సంఘటన అని విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పారు.

సంఘటనపై వివరణ తెలుపుతూ, నష్ట పరిహారం చెల్లించాలని పీకింగ్ చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ ఆయన ఈ విషయం చెప్పారు.

పీకింగ్‌లోవున్న భారత రాయబారి దురదృష్ట సంఘటన వెనుకవున్న గాదను చైనీస్ విదేశాంగ శాఖకు తెలిపి విచారం వ్యక్తపరచడంజరిగిందని ఆయనచెప్పారు.

ఎల్లప్పుడు పంటను ఇచ్చే గోధుమమొక్క

తాను కనుగొన్నట్టు రష్యన్ శాస్త్రజ్ఞుడు జిట్సిన్ వెల్లడి

బొంబాయి, జనవరి 7— గోధుమ పంటను వరుసగా ఉత్పత్తిచేస్తూ వుండే ఒక మొక్కను రష్యన్ శాస్త్రజ్ఞుడు ప్రొఫెసర్ జిట్సిన్ కనుగొన్నారట.

59వ అఖిలభారత సైన్స్ కాంగ్రెస్ మహా సభలలో వ్యాసం చదువుతూ జిట్సిన్ ఈ మొక్కను కనుగొనడంలో తాను చేసిన పరిశోధనల వివరాలను వెలిబుచ్చారు.

ఈ మొక్క వరుసగా పంటలు ఇస్తూ వుంటుందట, ఒకసారి పంట కోసిన తరువాత మరల మొక్క పంట విస్తుందట. ఈ విధంగా వరుసగా పంట వస్తూనే వుంటుంది.

ప్రయోగ దశలో ఇది విజయవంతమైనది. విస్తృత పరిధిలో ఇది ఏ విధంగా పని చేయగలదో వేచి చూడాలని ఆయన అన్నారు.

సెనేట్ విప్‌గా ఎడ్వర్డ్ కెనెడీ ఎన్నిక

వాషింగ్టన్, జనవరి 7— సెనెటర్ ఎడ్వర్డ్ ఎం. కెనెడీ మొన్న సెనేట్ విప్‌గా ఎన్నికైనారు. మున్ముందు ప్రెసిడెంట్ పదవికి పోటీచేసేందుకు ఇది ఆయనకు ఉపకారి కాగలదు.

లూసియానానుంచి డెమొక్రాట్ అభ్యర్థిగా పోటీచేసిన రస్సెల్ బి. లాంగ్‌తో తీవ్రస్థాయిలో పుంటుందని భావించబడిన ఈ పోటీ ఎడ్వర్డ్ ఎమ్. కెనెడీ చాలా సునాయాసంగానే గెలిచాడు.

"అణ్వస్త్రోత్పత్తిలో చైనాతో ఇండియా పోటీపడదు"

లండన్‌లో భారతీయ విద్యార్థుల నుద్దేశించి ప్రసంగిస్తూ ప్రధాని ఇందిర విశదీకరణ

లండన్, జనవరి 7—

అణ్వస్త్ర ఉత్పత్తిలో చైనాతో పోటీ పడాలనే తలంపు ఇండియాకు లేదని నిన్న ఇక్కడ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి స్పష్టంచేశారు.

భారతీయ విద్యార్థుల నుద్దేశించి ప్రసంగిస్తూ శ్రీమతి గాంధి ఈ విషయాన్ని వెల్లడించారు.

శ్రీమతి గాంధి ఇంకా ఇలా అన్నారు:—

"ఇండియా అణ్వస్త్ర వివరణ కోసం సతతం కృషి చేసింది. దాని కోసం ఇన్నిటికి అది కాయకక్షులా పాటు పడుతున్నది."

ఇక్కడ మహాత్మా గాంధీ సూడెంట్స్ హాస్టల్‌లో జరిగిన సమావేశానికి 500 మందిపైగా భారతీయ విద్యార్థులు హాజరైనారు.

నేడు ప్రారంభం కానున్న కామన్వెల్త్ ప్రధానుల సమావేశంలో పాల్గొనే నిమిత్తం శ్రీమతి గాంధి ఇక్కడికి వచ్చారు.

శ్రీమతి గాంధి తన ప్రసంగంలో ఇంకా ఇలా పేర్కొన్నారు:—

"ఒక్క బాంబు లేదా అణ్వస్త్ర సమాదాయం ఇండియాను సురక్షితం కానిండజాలదు. ప్రస్తుత దశలో యాటం బాంబును తయారు చేయడం మనకు శ్రేయోదాయకం కాదు."

ఇటీవల చైనావారు అణ్వస్త్ర పాటవ పరీక్ష జరిపిన నేపథ్యంలో, ఇండియా బాంబు ప్రయోగం చేయమన్నదా అన్న ప్రశ్నకు శ్రీమతి గాంధి జవాబు చెబుతూ. ఇండియా వెంటనే బాంబును తయారు చేయగల స్థితిలో లేదన్నారు.

ప్రధాని గాంధి ఇంకా ఇలా చెప్పారు:—

"అణుశక్తి గురించి మనము కొంత జ్ఞానాన్ని గడించాము. మనము అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు వినియోగిస్తున్నాము.

"అయితే, అణ్వస్త్రాలు ఇండియాకు భద్రతను చేకూర్చవు. ఏమైనప్పటికీ మన భద్రతా సమస్యను క్లిష్టమైన ఆర్థిక స్థితి దృష్ట్యా పరిశీలించాలి.

"ఆర్థిక దుస్థితిపై, దారిద్ర్యంపై ఇండియా కాయకక్షులా పోరాటం సాగిస్తున్నది. విదేశాలలో వుంటున్న భారత విద్యార్థులు తమ మనఃఫలకంపై తమ మాతృదేశాన్ని ఇదేవిధంగా చిత్రించుకోవాలి.

"ఇప్పటికే పారిశ్రామిక రంగంలో గట్టి పునాదులు వేయగలిగాము. ఇంకా మనము ఇబ్బందుల నుంచి విముక్తులం కాలేదనుకోండి అయితే మనకు నేడు ఆకారణం ద్యోతకమవుతున్నది.

"నేను స్టూడెంట్స్ హాస్టల్‌లోకి ప్రవేశించినప్పుడు ఒక కరపత్రం అందజేశారు. అది చూచి నేను కలవరం చెందలేదు. దానిలో కొన్ని అవివేకమైన విమర్శలు వున్నాయి. ఇండియా అంటే ఏమిటో, అది ఏమి కానున్నదో బొత్తిగా అవగాహన లేదని అది సూచిస్తున్నది.

"అట్టి అభిప్రాయం ఇక్కడ ఏర్పడి వుండడం విచారకరం. ఇండియాలో ఏళ్ళ తరబడి అక్రమ పాలన జరుగుతున్నదని, అదనీ, ఇదనీ కరపత్రం చెబుతున్నది."

భారతీయ విద్యార్థులతో మీటింగ్ హాల్ కిక్కిరిసిపోయింది వారు శ్రీమతి గాంధి ప్రసంగాన్ని మిక్కిలి శ్రద్ధావంతులై విన్నారు. ఆమె ప్రసంగాన్ని ముగించినప్పుడు వారు సుదీర్ఘ హర్షధ్వానాలు చేశారు.

శ్రీమతి గాంధి గౌరవార్థం ఆమె దన చేస్తున్న లండన్ క్లారిడ్జెస్ హోటల్‌లో విందు చేశారు. సింగపూరు న్యూజిలెండు, మారిషస్, గుయానా, మాల్టా ప్రధానులు కూడా విచ్చేశారు.

ఈ విందు జరిగిన తర్వాత ఇండియన్ హైకమిషన్ ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ. వివిధ దేశాల నాయకుల మధ్య ఇట్టి గోష్ఠి సమావేశం జరిగిందని. వారు పరస్పరం అభిప్రాయాలను తెల్పుకున్నారని చెప్పారు.

పశ్చిమాసియా సంక్షోభ పరిష్కారానికి సోవియెట్ కొత్త ప్రతిపాదనలు

ఇజ్రాయెల్ తిరస్కృతి

జెరూసలెం, జనవరి 7— పశ్చిమ ఆసియా సంక్షోభ పరిష్కారం నిమిత్తం వాషింగ్టన్, లండన్‌లకు సోవియెట్ యూనియన్ కొత్తగా చేసిన ప్రతిపాదనలను ఇజ్రాయెల్ తిరస్కరించింది.

విదేశాంగ మంత్రి శ్రీఅబాఇబన్ మొన్న ఇజ్రాయెల్ మంత్రివర్గానికి ఈ విషయాన్ని వెల్లడించారు.

పశ్చిమ రాజధాని నగరాలలో జరుగుతున్న సోవియట్ ప్రయత్నాల గురించి ఇజ్రాయెల్ తెలుసుకున్నదని, సోవియట్ ప్రతిపాదనలు మధ్య ఆసియాపై చర్చలకు ప్రాతిపదికలు కావాలని వని అమెరికా, బ్రిటన్‌లకు తాము తెలియపరచినట్టు శ్రీ ఇబన్ ప్రకటించారు.

శాంతి సంస్థాపన జరగకుండానే అక్రమిత అరబ్ భూభాగాలనుంచి ఇజ్రాయెల్ సేనలు వైదొలగాలని ఆ ప్రతిపాదనలు కోరుతున్నవని, అందుచేత అది తమకు సమ్మతం కాదని ఆయన వివరించారు.

లెబనాన్ రక్షణ సన్నాహాలు

బీరూట్, జనవరి 7— పశ్చిమ ఆసియాలో ఏర్పడిన ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితిలో ఇజ్రాయెల్ ఏక్షణంలోనైనా ప్రజ్వరిల్లగల యుద్ధ ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి లెబనాన్ మొన్న కొన్నికొత్త చర్యలను గైకొన్నది

సరిహద్దు గ్రామాలలో సేనలను పటిష్ఠం చేసే కార్యక్రమం ప్రారంభమైనట్టు సైనిక ప్రధానాధికారి ప్రకటించారు.

ఇజ్రాయెల్ దాడులను ప్రతిఘటించడానికి ప్రజలచేత అయుధధారణ జరిపిస్తున్నట్టు ఆయన తెలిపారు.

అగ్రరాజ్యాల శాంతి కృషి : ఈజిప్టు హర్షం

కయిరో, జనవరి 7— పశ్చిమ ఆసియా సంక్షోభ పరిష్కారానికి నాల్గు అగ్రరాజ్యాలు చేస్తున్న 'ప్రయత్నాలపట్ల మొన్న యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ పత్రికలు హర్షం ప్రకటించాయి.

పశ్చిమ ఆసియా పరిస్థితి ఏక్షణంలోనైనా యుద్ధంగామారే ప్రమాదం గల ప్రస్తుత పరిస్థితిలో వారి ప్రయత్నాలు వాంఛనీయమైనవని ఒక పత్రిక పేర్కొన్నది.

ఇక్కడ నిన్న జరిగిన17 వ జాతీయ వాలీబాల్ పోటీలలో పురుషులలో సర్వీసెస్ జట్టు ఉత్తర ప్రదేశ్ జట్టును, స్త్రీలలో కేరళ జట్టు హర్యానా జట్టును ఓడించాయి.

భారతీయ ఉత్పత్తుల దిగుమతికి అవకాశాలు

జపాన్ ప్రతినిధి వర్గానికి కేంద్ర వాణిజ్య శాఖ సూచన

న్యూఢిల్లీ, జనవరి 7—

భారత దేశం నుంచి ముడిసరకుల దిగుమతిని ఎక్కువ చేసుకొనడమే గాక, తమ దేశంలో ఉత్పత్తి చేసుకొన నటువంటి వస్తువులను భారత దేశం నుంచి దిగుమతి చేసుకొనడానికి గల అవకాశాలను గురించి పరిశీలించ వలసిందని కేంద్ర ప్రభుత్వం భారత దేశంలో పర్యటిస్తున్న జపాన్ వాణిజ్య ప్రతినిధి వర్గానికి సూచించినట్టు తెలుస్తున్నది.

సదకొండు మంది సభ్యులు గల జపాన్ వాణిజ్య ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ ఒకేషి ఓకమురా, ఉప నాయకుడు శ్రీ రింజరొకకు విన్న కేంద్ర వాణిజ్య శాఖ కార్యదర్శి శ్రీ కెటి లాల్‌ను కలుసుకొని, భారత దేశంలో తమ బృందం కృషిని గురించి ప్రాథమిక చర్చలు జరిపారు.

ఈ వాణిజ్య బృందం మొన్న రాత్రి ఇక్కడకు వచ్చింది. జపాన్ ప్రభుత్వం ఈ ఏర్పాటును ఏర్పాటు చేసింది. ప్రవాసాలు ఎస్ఎస్ పరిశీలన ప్రతినిధులు, అంతర్జాతీయ వాణిజ్య, పరిశ్రమల, విదేశీ వ్యవహారాల శాఖల మంత్రులు. జపాన్ ఎగుమతి, దిగుమతుల బ్యాంకి ప్రతినిధులు ఈ ప్రతినిధివర్గంలో వున్నారు.

కార్మికుల కొరత మూలంగాగాని లేక ఆర్థికంగా లాభదాయకం కాదని గాని జపాన్‌లో ఉత్పత్తి చేయని ప్రాథమిక ఉత్పత్తులను భారతదేశంనుంచి లాభదాయకంగా దిగుమతి చేసుకొనవచ్చునని శ్రీ లాల్ జపాన్ ప్రతినిధివర్గ నాయకునితో చెప్పారు.

ముడి సరుకులే కాకుండా, ప్రాథమిక ఉత్పత్తులను దిగుమతి చేసుకొనవలసిన అవసరం వుందని శ్రీ ఓకమురా అంగీకరించారు.

ఆ ప్రతినిధివర్గం భారతీయ అధికారులతో నేడు కూడా చర్చలు జరుపుతారు.

రష్యన్ నాయకులతో శ్రీ ధార్ భేటీ

మాస్కో విమానాశ్రయంలో అపూర్వ సంఘటన

మాస్కో, జనవరి 7— మాస్కోలో భారత రాయబారిగా నియమించబడిన శ్రీ డి ధార్ ఇక్కడకువచ్చిన కొద్ది నిమిషాలలోనే తన నియామక పత్రాలను సోవియెట్ అధ్యక్షునికి సమర్పించక ముందే. కొంత మంది సోవియట్ అగ్రనాయకులను కలుసుకున్నారు. సోవియట్ దౌత్య పద్ధతిలో ఇది అపూర్వమైన చర్య అని పి.టి.ఐ. విలేకరి వ్రాస్తున్నాడు.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధితో పాటు శ్రీ ధార్ అదే విమానంలో యిక్కడకు రావడం మూలంగా ఇది సాధ్యమైంది. ఉభయ దేశాల మధ్య సంబంధాలు మరింత బలపడేందుకు చిహ్నంగా, సోవియెట్ యూనియన్ ప్రథమ ఉపప్రధాని శ్రీ కెటి. ముజురోవ్ ప్రధాని ఇందిరా గాంధితో జరిపిన చర్చల సందర్భంలో శ్రీ ధార్ పాల్గొన పునికి రష్యా అంగీకరించింది.

శ్రీమతి గాంధి లండన్ బయలుదేరి వెళ్ళిన తరువాత సోవియెట్ నాయకులు మాస్కో విమానాశ్రయంలో ఇచ్చిన విందుకు శ్రీ ధార్‌ను ఆహ్వానించారు.

శ్రీ ధార్ తన అధికార నియామక పత్రాలను సోవియెట్ అధ్యక్షునికి వారం లేక పదిరోజులలో సమర్పిస్తారనుకుంటున్నారు.

ఇండియా-సోవియెట్ దేశాల మధ్య స్నేహం మరింత బలపడడానికి, ఉభయ దేశాల ప్రజల ప్రయోజనాల దృష్ట్యాను, సంబంధాలను పెంపొందడానికి ఇది ఉపయోగపడుతుందని శ్రీ ధార్ వర్ణించారు.

ఇండో-సోవియెట్ సంబంధాలు

న్యూఢిల్లీ, జనవరి 7— "భారత రష్యా స్నేహసంబంధాలు నామమాత్రమైనవి కావు. అది జవహర్‌లాల్ నెహ్రూ మనకు అందించిన పారంపర్యం" అని మొన్న ఇక్కడ ఇండో-సోవియెట్ మైత్రీసంఘం వారు రష్యాలో భారతరాయబారిగా నియమితులైన సందర్భంలో తన గౌరవార్థం ఏర్పాటు చేసిన సభలో శ్రీ ధార్ అన్నారు.

తాను రష్యాకు అంత స్నేహపూరితంగా పుండవని సందర్భంలో పెరుతున్నవనవి, అంటూ ఇంకా ఇలా పేర్కొన్నారు.

"ఏర్పడిన పెరెతి సోవియెట్ ప్రజల సుహృద్భావాలచేత పూరణ కాగలవని అనుకొంటున్నాను."

రష్యా దౌత్య కార్యాలయంలో దౌత్యోగి స్మిరినోవ్‌తో సహా పలువురు ఆయనకు అభినందనలు చెప్పారు.

కడచిన సంవత్సరం మొదటి సారిగా తాను చేసిన రష్యా పర్యటనను ప్రస్తావిస్తూ ఆ దేశంలో భౌతికంగా పరిచయం లేకపోయినా రష్యాతోను, రష్యా ప్రజలతోను ప్రత్యేక సంబంధ బాంధవ్యాలు ఉన్నాయని ఆ పేమాలం గురించి జవహర్‌లాల్ నెహ్రూ మనకు తెలియపరిచయం ఏర్పరచారని ఆయన పేర్కొన్నాడు.

పెక్కుదేశాలు పరస్పరాసత్యం క్రింద వున్న రోజులలో రష్యా నుంచి ఇండియా పొందిన "అమితమైన సహాయం" గురించి ప్రస్తావిస్తూ "అది నా తరానికే కాక భావి తరాలకు కూడా ఉత్తేజకారకం అని ఆయన అన్నారు.

నేడే శ్రీ ఎస్.ఎమ్. కాద్రి వరంగల్‌లో మకాం ప్రారంభం!

చక్కెర వ్యాధి (డయాబిటిస్) నయంచేయుటలో ఇండియా అంతటా వారి వంశ పారంపర్య ప్రఖ్యాతి గెలిచిన శ్రీ ఎస్. ఎమ్. కాద్రి ఇప్పుడు వరంగల్‌లో కొద్ది రోజులు మాత్రమే మకాం చేస్తున్నారు. అన్నం, చక్కెర తినుకనే నిషేధం లేకుండా రోగమును నయం చేసుకొన ఈ సువర్ణావకాశమును జారవిడుచుకొనకండి. కొద్ది మోతాదుల మందులోనే నూతనోత్సాహము బలము పొందగలరు.

సంప్రదింపుల వేళలు :
ఉ. 9 నుండి 1 గం. వరకు,
సా. 4 నుండి 7 గం. వరకు
అదివారం కూడా సంప్రదించవచ్చును.

ఎమ్ ఎస్. పాషా, మేనేజరు.,
మహేశ్వర్ లాడ్జి (ఫోన్: 454)
స్టేషన్ రోడ్డు, వరంగల్, ఎ.పి.
హైదరాబాద్—23.

గమనిక: క్యాంపులో డాక్టరుగారు స్వయముగా మందులు ఇస్తూవుంటారు. ఎవరైనా డాక్టరుగారు ప్రజలచేటివులనిమందులివ్వటంలేదనిమోసమనిగుర్తించవలెను.

మాచ్‌ఖండ్ విద్యుచ్ఛక్తిలో ఒరిస్సాకు హెచ్చు వాటా

ఆంధ్ర ప్రభుత్వంతో తాము సంప్రతింపులు జరుపుతున్నట్టు అధికారి వెల్లడి

భువనేశ్వర్, జనవరి 7—

మాచ్‌ఖండ్ జల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టునుంచి తమ వాటాలో ఇప్పటికంటె అదనంగా విద్యుచ్ఛక్తిని సేకరించే నిమిత్తం ఒరిస్సా ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో సంప్రతింపులు జరుపుతున్నట్టు ఒరిస్సా విద్యుచ్ఛక్తి మండలి చీఫ్ ఇంజినీర్ శ్రీ టి సి. మోహపత్రా నేడిక్కడ వెల్లడించారు.

ఒరిస్సా ఇంజనీరింగ్ కాంగ్రెస్ 14 వ వార్షికోత్సవాల సందర్భంగా జరుగుతున్న సభకు అధ్యక్షత వహిస్తూ, రాష్ట్ర అవసరాలను ఎదుర్కొనడానికి వీలుగా విద్యుచ్ఛక్తి సేకరణకు పూనుకొన్నట్టు శ్రీ మోహపత్రా చెప్పారు.

రాష్ట్రం దక్షిణ ప్రాంతంలోవున్న మిగ్ ఇంజన్స్ ఫాక్టరీ, కాస్టిక్ సోడా ఫ్యాక్టరీ ఇతరపరిశ్రమలకు అవసరమైన విద్యుచ్ఛక్తి చాలినంతలేదు. అందువల్ల ఈ అవసరాలను తీర్చే నిమిత్తం విద్యుచ్ఛక్తి సరఫరా గురించి రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో సంప్రతింపులు జరుపుతున్నది అని ఆయన చెప్పారు.

జలాపుట్ ఆనకట్ట ఎత్తుపెంచినందువల్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి పెరిగిందని ఆయన పేర్కొన్నారు.

మాచ్‌ఖండ్ ప్రాజెక్టును ఉభయ ప్రభుత్వాలు కలసి నిర్మించినవి.

"నిరుపేదలకు సాంఘిక న్యాయం"

వెనుకబడిన వర్గాల దర్యాప్తు కమిషనన్‌కు ఏలూరులో క్రైస్తవుల అభ్యర్థన

ఏలూరు, జనవరి 7— ఆంధ్ర ప్రదేశ్ క్రైస్తవ మహాసభ వ్యవస్థాపకులు శ్రీబండి శ్రీనివాసరావు, క్రైస్తవ సాంస్కృతిక, సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీ దాసరి వందనం, కార్యదర్శి శ్రీ టి జాన్‌రత్నం ప్రభృతులు మొన్న ఇక్కడకువచ్చిన వెనుకబడినవర్గాల దర్యాప్తు సంఘాన్ని కలుసుకొని క్రైస్తవ మతం పుచ్చుకున్న షెడ్యూల్డు కులాల తరపున మెమొరాండాన్ని సమర్పించారు.

క్రైస్తవ మతాన్ని స్వీకరిస్తున్న హరిజనులు వారితోటి సోదరులవలె సాంఘికంగా, ఆర్థికంగా అట్టడుగునవడి వున్నారని. పేదరికంలో బ్రతుకుతూ అంటరానివారుగానే పరిగణింప బడుతున్నారని కమిషనుకు తెలియజేశారు.

విన్నుతాతులవారి సందరిని వారిమతంతో నిమిత్తం లేక

సోవియెట్ ప్రతిపాదనకు ఇజ్రాయెల్ తిరస్కృతి

భద్రతాసంఘం నాన్-పర్మనెంట్ సభ్యులకు ఈజిప్టు నుంచి వర్తమానం

కయో, జనవరి 7— మధ్య ఆసియా శాంతియుత పరిష్కారానికి సోవియెట్ ప్రతిపాదనను ఇజ్రాయెల్ తిరస్కరించినట్టు భద్రతా సంఘంలోని నాన్-పర్మనెంట్ సభ్యులకు నిన్న యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ తెలియపరచింది.

కామన్‌వెల్త్ ప్రధానుల సభ

అజెండాలో రొడీషియాకు ద్వితీయ స్థానం

లండన్, జనవరి 6—28దేశాల కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశం అజెండాను నేడు తుదిరూపు దరించింది.

రొడీషియా సమస్య అజెండాలో రెండవ స్థానం ఆక్రమించింది. ప్రపంచ వ్యవహారాలను కామన్‌వెల్త్ నాయకులు సమీక్షించిన తరువాత గురు, శుక్రవారాలు రొడీషియా సమస్యపై చర్చ జరగవచ్చు.

దక్షిణ వియత్నాం విద్యామంత్రి మృతి

బాంబులదాడిలో

సైగాన్, జనవరి 6— దక్షిణ వియత్నాం విద్యామంత్రి డాక్టర్ లీమిన్‌త్రై చేతిబాంబు దాడిలో మరణించారు.

దౌర్జన్యవాదులు ఆయన ప్రయాణిస్తున్న కారుపై బాంబు విసరగా డ్రైవరు కూడా మరణించాడు.

కారు డ్రైవర్ మృతి,

సైగాన్, జనవరి 6— సైగాన్ పట్టణంలో జనసమ్మర్దమైన వీధిలో విద్యామంత్రి డాక్టర్ లీమిన్‌త్రై వెడుతున్న కారుపై నేడు తిరుగుబాటుదారులు బాంబు విసరగా మంత్రి తీవ్రంగా గాయపడ్డారు.

డాక్టర్ లీమిన్‌త్రై కారు డ్రైవరు అక్కడే తక్కడే మరణించగా, మంత్రి, అంగరక్షకుడు గాయపడ్డారు. ఈ సంఘటనలో దారిని పోతున్న ఇద్దరు వ్యక్తులు కూడా గాయపడినట్టు పోలీసులు తెలిపారు.

వియత్కాంగ్‌లు ఈ దాడులను విపరీతంగా సమాచార మంత్రిత్వశాఖ ప్రతినిధి తెలిపారు.

పారిస్ శాంతి సంప్రతింపులు

ద్విపక్ష సమావేశం ప్రతిపాదనకు హనోయ్ తిరస్కృతి

వాషింగ్టన్, జనవరి 6— వియత్నాం సమస్యపై ద్విపక్షాల సంప్రతింపుల ప్రతిపాదన అమెరికా తీసుకువచ్చిన పక్షంలో దానిని తాము త్రోసిపుచ్చగలమని ఉత్తర వియత్నాం నేడు హెచ్చరించింది.

వియత్నాం శాంతి సంప్రతింపులు ప్రారంభించడానికి ముందుగా విరమించిన తేదీ గడచిపోయి ఇప్పటికి రెండు నెలలు కావచ్చింది. ఇంకా తాము చేసిన ప్రతిపాదనలపై అమెరికా జవాబు రాలేదని ఉత్తర వియత్నాం ప్రతినిధి నేడు తెలిపారు.

కీన్యా భారతీయులు

ఇండియాకు రావడానికి బ్రిటన్ ఆర్థిక సహాయానికి విజ్ఞప్తి

నైరోబి, జనవరి 6—బ్రిటన్‌కు బదులు ఇండియాకు వలస వెళ్ళడానికి కీన్యాలోని ఏషియన్ విద్యావేత్తలకు ఆర్థిక సహాయం చేయడం గురించి బ్రిటన్ ఎరిటీరియాలని నేడు కీన్యా ఏషియన్ నాయకులు కోరారు.

ఈ సమస్యపై బ్రిటిష్ అధికారులతో సంప్రతింపులు జరుగుతున్నాయని, ఈ సమస్యను పరిశీలించగలమని బ్రిటన్ హామీ ఇచ్చిందని నైరోబీలోని బ్రిటిష్ పౌరుల సంఘం ప్రతినిధి శ్రీ రసిక్ షా తెలిపారు.

విద్యావేత్తలలో హెచ్చుభాగం భారతీయులు.

25 వేల టన్నుల "బాలాహార్" ఉత్పత్తి

న్యూఢిల్లీ, జనవరి 6— ఆహార సంస్థ గత ఏడాది 25 వేల టన్నుల "బాలాహార్" ఉత్పత్తి చేసింది.

బలవర్ధకమైన ఈ ఆహారాన్ని స్కూలు పిల్లలకు మధ్యాహ్న భోజనంకింద పెట్టడానికి వివిధ పాఠశాలలకు పంచిపెడతారు.

"బాలాహార్"ను అన్ని రాష్ట్రాలలోను తగిన ప్రచారం పొందుతున్నది.

రెండు సింగపూరు పడవల అడ్డగింపు

అధికారరీత్యా తమ కెట్టి సమాచారం అందలేదని భారత హైకమిషన్ ప్రకటన

సింగపూర్, జనవరి 6—సింగపూరుకు చెందిన చేపలుపట్టే పడవను రెండువారాల క్రితం అంతర్జాతీయ జలాలలో భారతీయ గస్తీదళంవారు అడ్డగించి, పడవలోని ఏడుగురు వ్యక్తులను అండమాన్ దీవులలో నిర్బంధంలో ఉంచినట్టు సింగపూరు మత్స్యకారుల సంఘం అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

తమను విడుదల చేయవలసిందిగా కోరుతూ సింగపూరులోని భారత హైకమిషన్‌కు ఒక పిటిషన్‌ను సమర్పించాలని కొరుతూ మత్స్యకారుల సంఘానికి పట్టుబడిన ఏడుగురు వ్యక్తుల తరపున నేడు పత్రికా విలేకరులకు శ్రీ టాన్ ఈ క్యాంగ్ ఒక లేఖ వ్రాశారని ఆయన చెప్పారు.

తమ పడవ డిసెంబర్ 24 వ తేదీన హిందూ మహాసముద్రం పైపుకు వెడుతుండగా భారతీయ గస్తీదళం వారు తమ పడవను అంతర్జాతీయ జలాలలో పట్టుకున్నట్టు శ్రీ టాన్ తెలియజేసినట్టు ఆయన వివరించాడు.

గత నవంబర్‌లో కూడా సింగపూరుకు చెందిన చేపలు పట్టే పడవను అడ్డగించి, అందులోని ఎనిమిదిమందిని అండమాన్‌లో నిర్బంధించినట్టు ఆయన చెప్పాడు.

అయితే రెండు పడవలను పట్టుకొన్నారన్న ఆరోపణ విషయమై అధికార రీత్యా తమకెట్టి సమాచారం అందలేదని భారత హైకమిషన్ ప్రతినిధి స్పష్టంచేశారు.

కామన్‌వెల్త్ సమావేశం

300 మంది ప్రదర్శన

లండన్, జనవరి 7— 300 మంది నేడు కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశం జరిగే భవనంవద్ద ప్రదర్శన జరిపారు.

రొడీషియాలో మెజారిటీ పరిపాలన ఏర్పడాలని కొందరు రొడీషియాలో శ్వేతజాతి పక్షం వహించాలని మరికొందరు వినాదాలు చేశారు.

అయాట్ "టోగన్ రాజ్యాంగాన్ని"రద్దు చేయాలని రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని మరికొందరు కోరారు. ప్రధాని ఇందిరాగాంధీకి మెమొరాండం ఇవ్వడానికి కొందరు ప్రయత్నించారు.

ఇజ్రాయెల్‌కు ఆయుధాల సప్లయిపై ఫ్రాన్స్ ఆంక్ష

పారిస్, జనవరి 7— ఇజ్రాయెల్‌కు ఆయుధాల ఎగుమతిపై ఫ్రాన్స్ ఆంక్ష విధించినట్టు అధికార వర్గాలు కూడా ధృవపరచాయి.

టీరూట్ విమానాశ్రయంపై ఇజ్రాయెల్ దాడికి ప్రతీకార చర్యగా ఫ్రాన్స్ ఈ చర్య గైకొన్నది.

ఆత్మకూరు గ్రామంలో వ్యవసాయకూలీలకు, రైతులకు సంఘర్షణ

ఎనిమిదిమందికి గాయాలు: ఒకనికి ప్రమాద పరిస్థితి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మంగళగిరి, జనవరి 7— ఇక్కడకు రెండు మైళ్ళదూరంలో వున్న ఆత్మకూరు గ్రామంలో నిన్న సాయంత్రం వ్యవసాయ కూలీలకు, రైతులకు మధ్య రాళ్ళు, కర్రలు గొడ్డళ్ళతో జరిగిన సంఘర్షణలో నలుగురు రైతులకు గాయాలు తగిలాయని, వారిలో ఇద్దరికితీవ్రగాయాలుతగిలినందునగుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి చేర్చారు.

తిరిగి నిన్న రాత్రి కూడా ఇదివరకు మధ్య సంఘర్షణ జరిగింది. ఈ సంఘర్షణలో నలుగురు వ్యవసాయ కూలీలకు గాయాలు తగలగా వారిని కూడా గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి చేర్చారు.

రైతులలో ఒకరికి తల పగలగా, మరొకరికి కాలు విరిగింది. ఇంకొకరికి గొడ్డలి దెబ్బ తగిలింది. వ్యవసాయ కూలీలలో ఒకని పరిస్థితి ప్రమాదకరంగా వున్నట్టు తెలుస్తున్నది.

ఈ సంఘటన గ్రామ ప్రజలలో భయాందోళనలను రేకెత్తించింది.

మంగళగిరి పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

ఇంతకుముందు ఉభయ పక్షాలమీద గుంటూరు రెవిన్యూ డివిజినల్ ఆఫీసర్ దగ్గర 107 సెక్షన్ క్రింద బైండోవర్ కేసు జరుగుతుండగా, నిన్న ఈ సంఘర్షణలు జరిగాయి.

వ్యవసాయ కూలీలు గ్రామంలో దొంగతనాలకు పాల్పడుతున్న ఆరోపణపై సంఘర్షణలు జరిగినట్టు తెలుస్తున్నది.

నాగర్‌కోయిల్‌లో 71 మంది అరెస్టు

నాగర్‌కోయిల్, జనవరి 7—45 కేసుల సందర్భంలో పోలీసులు మొత్తం 71 మందిని అరెస్టు చేశారు.

అరెస్టు అయినవారిలో ఇద్దరికిమినహా మిగిలినవారికి బెయిల్ ఇచ్చారు.

విద్యాభివృద్ధికి అదనపు వనరుల సమీకరణ

కేంద్ర విద్యాసలహాబోర్డు స్థాయీసంఘం చర్చ

హైదరాబాద్, జనవరి 6— విద్యకు సంబంధించిన కేంద్ర సలహాబోర్డు స్థాయీసంఘం తొలి సమావేశం నేడిక్కడ ప్రారంభమైనది.

ఈ సమావేశం రెండు రోజులపాటు జరుగుతుంది.

నాలుగవ ప్రణాళికా కాలంలో రాష్ట్ర, కేంద్ర రంగాల కేటాయింపులకు సంబంధించిన ప్రతిపాదనల పరిశీలన, విద్యకు ముఖ్యంగా విస్తరణకు, ప్రాథమిక విద్యాభివృద్ధికి అదనపు వనరుల సమీకరణకు మార్గాల పరిశీలన—మున్నగు అంశాలను అజెండాలో చేర్చడం జరిగింది.

త్రిభాషా సూత్రం, దానిని సమర్థంగా అమలు చేయడానికి గైకొనవలసిన చర్యలు, భాషా అల్పసంఖ్యాక వర్గాల విద్యా సమస్యలు — మున్నగు వాటిని కూడా సమావేశం చర్చించగలదు.

స్థాయీ సంఘంలోని సభ్యులతోపాటు రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన విద్యా మంత్రులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

కేంద్ర విద్యామంత్రి డాక్టర్ త్రిగుణసేన్ అధ్యక్షత వహించి విద్యా రంగానికి కేటాయింపుకు సంబంధించి, సెంట్రల్ ప్లానింగ్ గ్రూపు రు. 408 కోట్లను సిఫారసు చేసినప్పటికీ, కేంద్ర మంత్రిత్వ శాఖ కూడా రు. 400 కోట్ల ప్రణాళికను రూపొందించినప్పటికీ విద్యకు కేంద్రం కేటాయింపు రు. 250 కోట్లు మాత్రమే వున్నట్టు సమావేశానికి సిద్ధంచేసిన ఒక పత్రంలో పేర్కొన్నారు.

మొత్తం రు. 6500 కోట్ల ప్రణాళికా వ్యయానాలో, రాష్ట్రాలలో, విద్యకు మొత్తం కేటాయింపులు రు. 510 కోట్ల మేరకు మాత్రమే వున్నట్టుగా కానవస్తున్నది. మొత్తం ప్రణాళిక కేటాయింపులలో విద్యకు కేటాయింపు ఎనిమిది శాతం మేరకు మాత్రమే వున్నది. (మొదటి మూడు ప్రణాళికలలో విద్యకు, రాష్ట్ర కేటాయింపులలో సుమారు పది శాతం కేటాయించడం జరిగింది. నాలుగవ ప్రణాళికలో విద్యకు కేటాయింపు మొత్తం కేటాయింపులో 12.4 శాతం మేరకు వుండగలదని భావిస్తున్నారు)

కేంద్ర పాలిత ప్రాంతాలన్నింటిలోను, విద్యకు మొత్తం రు. 40 కోట్ల మేరకు కేటాయించడం జరగవచ్చు. అందువల్ల అన్ని రాష్ట్రాలలోను, కేంద్ర పాలిత ప్రాంతాలలోను విద్యకు మొత్తం కేటాయింపు రు. 550 కోట్ల మేరకు వుండగలదు.

నాలుగవ ప్రణాళికలో విద్యకు మొత్తం పెట్టుబడి సుమారు రు. 800 కోట్లు వుండగలదు. సెంట్రల్ ప్లానింగ్ గ్రూపు రు. 1300 కోట్లకు కేటాయించాలని సిఫారసు చేసింది. కేంద్ర విద్యాసలహా బోర్డు కూడా విద్యకు నాలుగవ ప్రణాళికలో రు. 1500 కోట్ల కేటాయించాలని సూచించడం జరిగింది.

రు 14,800 కోట్ల మేరకువున్న మొత్తం నాలుగవ ప్రణాళికలో విద్యకు రు. 800 కోట్లు కేటాయింపు, మొత్తం పెట్టుబడిలో 5.4 శాతం మేరకు మాత్రమే వున్నది.

మొదటి మూడు ప్రణాళికలలో విద్యకు కేటాయింపు, మొత్తం పెట్టుబడిలో ఏడు శాతంవున్నది. తొగడ ప్రణాళికలలో పోల్చి చూస్తే, నాలుగవ ప్రణాళికలో విద్యకు చాలా తక్కువగా ప్రాధాన్యం చూపినట్టు విదితం కాగలదు.

అందువల్ల అట్టి పరిస్థితులలో వార్షిక ప్రణాళికలలో విద్యకు ఎక్కువ మొత్తాలకు కేటాయించడం అత్యావశ్యకమని సమావేశానికి సిద్ధంచేసిన ఆ పత్రంలో స్పష్టం చేయడం జరిగింది.

అహారధాన్యాలు కాకుండా 11 కోట్ల 60 లక్షల డాలర్ల మేరకు పాకిస్తాన్‌కు అమెరికా సహాయం

అసోసియేటెడ్ ప్రెస్ వలన తెలుస్తున్నట్టు న్యూఢిల్లీ వార్త,

విద్యుచ్ఛక్తి సరఫరాపై హెచ్చుటారిఫ్ వసూలు నిలుపుదల

తెనాలి జిల్లా మున్సిఫ్‌చే ఇంజంక్షన్ జారీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, జనవరి 6— మూడవతేగ (కేటగిరి)కి చెందిన గృహ సంబంధేతర విద్యుచ్ఛక్తి సరఫరాకు హెచ్చు రేట్లపై టారిఫ్ వసూలు ఆపుదలకు తెనాలి ప్రధాన జిల్లా మున్సిఫ్ శ్రీ ఎ. శంకరప్ప శాశ్వతాలీక ఇంజంక్షన్ ఉత్తర్వును గత గురువారం నాడు జారీచేశారు.

1967 సంవత్సరం నుంచి హెచ్చించిన రేట్లపై టారిఫ్ చెల్లింపు కోరడం న్యాయసమ్మతం కాదని, విరంకుశమైనదని, చార్జీలను చెల్లించనందువల్ల తమ యాచిట్టుకు కనెక్షన్ త్రెంచివేయడం అసంబద్ధమని గృహసంబంధేతర విద్యుచ్ఛక్తి వినియోగదారులకు ప్రాతినిధ్యం వహించిన శ్రీ వి. రామకృష్ణయ్య, శ్రీ చుండూరి వెంకట సత్యనారాయణ మరి నలుగురు వర్తకులు దావా వేశారు.

ఫిబ్రవరి మూడవ తేదీన విచారణ జరుగుతుంది. శ్రీ లక్కరాజు రామనాథరావు, శ్రీ ఎల్. వి. పి. ఆర్. విరలేశ్వర శర్మ పిటిషనర్ల తరపున న్యాయవాదులుగా హాజరయ్యారు.

ప్రీమీపర్సుల సమస్య

రాజ్యాంగ నిర్మాతల హామీలను గౌరవించాలని రాజాజీ సూచన

న్యూఢిల్లీ, జనవరి 6— ప్రీమీపర్సుల విషయంలో మాజీ సంస్థానాధీశులకు రాజ్యాంగ నిర్మాతలు ఇచ్చిన హామీలను గౌరవించాలని శ్రీ సి. రాజగోపాలాచారి కేంద్రప్రభుత్వాన్ని కోరారు.

సర్దార్ పటేల్, జవహర్‌లాల్ నెహ్రూ లార్డ్ మౌంట్‌బాటెన్, తాను సంస్థానాధీశులకు ఇచ్చిన హామీలను అయన గుర్తు చేశారు.

"స్వరాజ్య" పత్రికలో ప్రచురించిన ఒక వ్యాసంలో ప్రీమీపర్సుల విషయంలో ఒప్పందం నిర్మాతను గౌరవించాలని ఆయన సూచించారు.

ప్రభుత్వం ఉద్దేశం ఏమైనప్పటికి కాంగ్రెసువాదులు, ముఖ్యంగా కాంగ్రెసు ఎం. పి.లు రాజ్యాంగ నిర్మాతలు ఇచ్చిన హామీలను భంగపరచే ప్రభుత్వ ప్రయత్నాలను విరుత్సాహపరచాలని ఆయన సూచించారు.

50 లక్షల సంతకాలతో పిటిషన్

"మే డే"న పార్లమెంటుకు సమర్పణ

న్యూఢిల్లీ, జనవరి 6 — వచ్చే మే డే రోజున 50 లక్షల సంతకాలతో కనీసవేతనం కోరుతూ కేంద్ర ప్రభుత్వోద్యోగులపై కేసులు ఉపసంహరించాలని విజ్ఞప్తిచేస్తూ పార్లమెంటుకు మహజరు సమర్పించడం జరగగలదని కమ్యూనిస్టు పార్టీ చైర్మన్ శ్రీ ఎస్.ఎ. డాంగే నేడు ప్రకటించారు.

అత్యవసర సర్వీసుల చట్టాన్ని ఉపసంహరించాలని ఆ మహజరులో కోరగలరు.

కేంద్ర ప్రభుత్వంపై టెలిగ్రాఫ్ సిబ్బంది సంఘం రిట్

ఢిల్లీ హైకోర్టు ఆమోదం

న్యూఢిల్లీ, జనవరి 6— అఖిల భారత టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ సిబ్బంది సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ బి. పి. గుప్త కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంప్రతింపుల సంఘం జాతీయ మండలి సమావేశంలో తనను పాల్గొనకుండా అంక్షి విధింపుకు వ్యతిరేకంగా దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు ఆమోదించింది.

మూలవేతనం కనుపుత్వం విలీనీకరణ ప్రతిపాదనను తిరిగి వచ్చే సమావేశంలో తీసుకురావడానికి తనను అనుమతించాలని శ్రీ గుప్త చేసిన అభ్యర్థనపై ప్రభుత్వం జవాబు దాఖలుచేయడానికి రెండు వారాల గడువును కోర్టు నిర్ణయించింది.

లింగంపర్తిలో నాటకోత్సవాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పెద్దాపురం, జనవరి 7— శ్రీ వడుపుల జోగిరాజు అధ్యక్షతన లింగంపర్తిలో మూడు రోజులపాటు శ్రీ వీరవెంకట సాయి నాట్యమండలి ప్రథమ వార్షికోత్సవాలు జరిగాయి. పెద్దాపురం లలితకళా సమితి అధ్యక్షులు శ్రీ వందన కోటేశ్వరరావు ఉత్సవాలకు ప్రారంభోత్సవంచేశారు.

ఏలేశ్వరంలోని శ్రీ సాయి నాట్యమండలి కార్యదర్శి శ్రీ పొన్నూరు అనంతాచార్యులు. కాకినాడలోని శ్రీమతి ఛాయాదేవి గ్రంథాలయ వ్యవస్థాపకులు శ్రీ పులగం వెంకటరెడ్డి, పండితకవి శ్రీ రెడ్డి రామమూర్తి మండలి సాధించిన కృషిని అభినందిస్తూ ప్రసంగించారు.

ఈ సందర్భంగా యువ రచయిత శ్రీ ఈశ్వర్ వరప్రసాద్‌ను నాట్యమండలి తరపున శ్రీ వడుపుల జోగిరాజు సన్మానించి, ఆయనకు రజత పాత్రను బహూకరించారు.

ప్రారంభంలో లింగంపర్తి పంచాయతీ సర్పంచ్ శ్రీ వడుపుల అప్పలరాజు జండా ప్రతిష్ఠాపన కావించారు. నాట్యమండలి అధ్యక్షులు శ్రీ చిక్కాల అప్పారావుదాసు స్వాగతం పలికారు. కార్యదర్శి శ్రీ రెడ్డి సత్యనారాయణమూర్తి వార్షిక నివేదికను సమర్పించారు.

ఈ మూడు రోజులపాటు శ్రీ వీర వెంకటసాయి నాట్యమండలివారు వరసగా "ప్రాణంకన్న దేశమిన్న", "ప్రేమించిన హృదయాలు", "అరవి కన్నీరు" అనే నాటకాలు ప్రదర్శించారు.

ఉత్తమ కళాకారులకు శ్రీ కందర కోటేశ్వరరావు బహుమతులను అందచేశారు.

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య సప్తతి పూర్త్యుత్సవాలు

విజయవాడ, జనవరి 6— శాసనమండలి మాజీ చైర్మన్ శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య సప్తతి పూర్త్యుత్సవాలు వచ్చే తొమ్మిదవ తేదీన అవనిగడ్డలో పెద్దఎత్తునజరుగుతాయి.

సన్మాన సభలలో స్పీకర్ శ్రీ వి. వి. సుబ్బారెడ్డి, కౌన్సిల్ చైర్మన్ శ్రీ పిడతల రంగారెడ్డి, నీటిపారుదలశాఖ మంత్రి శ్రీ శీలం సిద్ధారెడ్డి పాల్గొంటారు. డిసీసీ వైజ్ఞానిక సాంఘిక సేవాసమితి అధ్యక్షులు శ్రీ ఎం. వి. కృష్ణారావు పర్యవేక్షణకింద జరుగుతాయి.

పెషావర్‌లో కవులు, రచయితల నిరసన ప్రదర్శన

రావల్పిండి, జనవరి 6—పత్రికలపై ఆంక్షలు విధించినందుకు నిరసనగా పెషావర్‌లో రచయితలు, కవులు ప్రదర్శన జరిపారు.

"రచయితలను విడుదల చేయాలి" "మా కలాలు మా కివ్వాలి" అనే నినాదాలుగల అట్టలతో దీక్షేగింపు జరిపారు

గాలిబ్ శతజయంతి ఉత్సవాలు

పలు ప్రముఖ దేశాలు పాల్గొనే సూచన

న్యూఢిల్లీ, జనవరి 7—భారత దేశంలో వచ్చే ఫిబ్రవరిలో జరిగే గాలిబ్ శతజయంతి ఉత్సవాలలో సోవియెట్ యూనియన్, అమెరికా, ఇంగ్లండ్, ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్‌లతో సహా అనేక దేశాలు పాల్గొంటాయి.

ఆ ఉత్సవాలలో పాల్గొనవలసిందని ప్రపంచ విజ్ఞానసంస్థ సభ్య దేశాలను కోరుతూ తీర్మానించింది.

భారతదేశంలో ఈ ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగనుండగా, సోవియెట్ యూనియన్, ఇరాన్ వంటి దేశాలు గాలిబ్ వ్రాసిన "దివాన్స్" (గేయ సంకలనం)ను ఉర్దు, పర్షియన్ భాషలలో ప్రకటించనున్నట్టు కేంద్ర పాఠ్యాంశ కార్యవృద్ధి శాఖ మంత్రి శ్రీ ఫఖరుద్దీన్ అలీ అహమ్మద్ తెలియజేశారు. శ్రీ అహ్మద్ గాలిబ్ శత జయంతి ఉత్సవాల కమిటీ ప్రధాన కార్యదర్శి కూడా.

విజయవాడలో అగ్నిప్రమాదం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ; జనవరి 7— ఇక్కడి విజయ టాకీస్ ప్రక్కన నేటి పాయంత్రం నాలుగు గంటలకు అగ్నిప్రమాదం సంభవించి ఒక ఇల్లు పరపరామ్మీతి అయినది, పది కుటుంబాలవారు నిర్వాసితులయారు. సుమారు అయిదువేల రూపాయలమేరకు ఆస్తి నష్టం జరిగినట్టు అంచనావేశారు.

విదేశాలలోని ఆంధ్రుల శిక్షణకు స్కాలర్‌షిప్స్

రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనలో వున్నట్టు సమాచార మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 7—

ఇక్కడ శిక్షణ పొందడానికి విదేశాల నుంచి వచ్చిన తెలుగువారికి స్కాలర్‌షిప్స్ యిచ్చే విషయం రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని రాష్ట్ర సమాచార, జనసంబంధ శాఖ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ నిన్న చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ నాట్య సంఘం అధ్యక్షుడు ఇక్కడ కళాభవన్‌లో దక్షిణాఫ్రికా దర్బాన్‌లోని ఆంధ్ర మహాసభ ప్రతినిధులకు సన్మానం జరిపేందుకు ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ ఆయన ఈ విషయం వెల్లడించాడు.

విదేశాలలోని ఆంధ్రులకు, అక్కడ తెలుగు సాహిత్యం అభివృద్ధిచేసే దృష్టితో, సాహిత్యం, నృత్యం, ఇతర సాంస్కృతిక రంగాలలో రెగ్యులర్ కోర్సులను నిర్వహించాలని కూడా ఆయన చెప్పారు.

విదేశాలలో వున్న తెలుగు ప్రజలకు శిక్షణ ఇచ్చేందుకు తెలుగు కళాకారులను, పండితులను విదేశాలకు పంపిస్తామనికూడా, సమాచార మంత్రి తెలియజేశారు.

దేశంలోని వివిధ ప్రాంతాలలోను విదేశాలలోను వున్న ఆంధ్రులతో సన్నిహిత సంబంధాలు ఏర్పాటుచేయడానికి జనసంబంధ శాఖలో ఒక అధికారిని నియమించే ప్రతిపాదనకూడా ప్రభుత్వ పరిశీలనలో వున్నట్టు శ్రీ కొండా లక్ష్మణ్ వెల్లడి చేశారు.

విదేశాలలోని ఆంధ్రులకు బహుమతిగా ఆంధ్రప్రదేశ్ తెలుగు మాసపత్రికను, ఇతర తెలుగు ప్రచురణలను పంపించేందుకు ప్రభుత్వం అవసరమైన ఏర్పాట్లు చేస్తుందని కూడా ఆయన చెప్పాడు.

ఇందు మూలంగా సన్నిహిత సంబంధాలు ఏర్పడడానికి, ఆయా దేశాలలోని తెలుగు ప్రజలు సాంస్కృతిక, సాహిత్య కార్యక్రమాలు అనుసరించడానికి తోడ్పడుతుందని మంత్రి చెప్పారు.

విదేశాలలోవుంటున్న ఆంధ్రులతో సంబంధాలు కొనసాగించడానికి, సాంస్కృతిక, సాహిత్య రంగాలలో వారి పరిస్థితిని మెరుగు పరచడానికి ప్రభుత్వం సాధ్యమైనంత సహాయం చేస్తుందని ఆయన తెలియజేశారు. విదేశాలలో వుంటున్న ఆంధ్రులలో తెలుగు సంస్కృతి అభివృద్ధికి, ప్రోత్సాహానికి సాంస్కృతిక సంఘాలు నిర్వహించవలసిన పాత్ర ఎంతో వుందని కూడా శ్రీ కొండా లక్ష్మణ్ చెప్పాడు.

నాట్య సంఘం ఉపాధ్యక్షులు శ్రీ పి. ఎస్.ఆర్. అప్పారావు అతిథులకు స్వాగతం చెప్పాడు.

ఇక్కడి పరిస్థితులను స్వయంగా తెలుసుకునేందుకు శ్రీ ఎ. జె. నాయుడు, శ్రీ పి. ఎం. నాయుడు దర్బాన్ నుంచి ఇక్కడకు వచ్చారని ఆయన తెలియజేశారు.

అర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ పోతుకూచి సాంబశివరావు ప్రతినిధులను పరిచయం చేశారు.

తమకు ప్రోత్సాహం యిచ్చినందుకు, బలపర్చినందుకు శ్రీ ఏ. జె. నాయుడు, శ్రీ పి.ఎం. నాయుడు రాష్ట్ర ప్రభుత్వానికి, సాంస్కృతిక సంఘాలకు తమ కృతజ్ఞతలను తెలియజేశారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ పి. ఆర్. కృష్ణ వందన సమర్పణ చేశారు.

ఫూల్‌పూర్ ఉపఎన్నిక

కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ కె.డి.మాలవ్యా నియామకం

న్యూఢిల్లీ, జనవరి 7— మాజీ కేంద్ర మంత్రి శ్రీ కె. డి. మాలవ్యా అల్లాబాద్ జిల్లాలోని ఫూల్‌పూర్ పార్లమెంటరీ నియోజకవర్గం ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తారు.

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ రాజీనామా యివ్వడంమూలంగా ఈ ఉప ఎన్నిక జరుగుతున్నది.

శ్రీ మాలవ్యా ప్రస్తుతం ఆనియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. కొద్దిరోజులలో ఆయన తన నామినేషన్ పత్రం దాఖలు చేస్తారు.

సంయుక్త సోషలిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ జానేశ్వర్ మిశ్రా ఫూల్‌పూర్ పార్లమెంటరీ నియోజకవర్గంలో నిన్న తన నామినేషన్ పత్రం దాఖలు చేశారు.

భారతీయ క్రాంతిదళ్ అభ్యర్థి శ్రీ సంగం లాల్‌పాండే కూడా ఈ నియోజకవర్గంలో తన నామినేషన్ పత్రాన్ని నిన్న దాఖలు చేశారు.

ఇరాన్ రాజు చంద్రపూర్ రాక

వేట నిమిత్తం అడవిలోనికి పయనం

చంద్రపూర్, జనవరి 7— ఇరాన్ షా నేటి మధ్యాహ్నం రాంచీ నుంచి ప్రత్యేక విమానంలో ఇక్కడకు వచ్చారు.

ఆయన ఇక్కడ నుంచి చంద్రపూర్ అడవులలోనికి వేటకు వెళ్ళారు. ఆయన వెంట కేంద్ర మంత్రి డాక్టరు కరణ్‌సింగ్ కూడా వున్నారు.

చంద్రపూర్ విమానాశ్రయంవద్ద ఇరాన్ రాజుకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ ఆంధ్రప్రదేశ్ మంత్రి శ్రీ నాసిక్ రావు తిర్పుండే ప్రభృతులు స్వాగతం చెప్పారు.

ఇక్కడకు చేరిన కొద్దిసేపటికే ఆయన శ్రీ నాయక్‌ను వెంటబెట్టుకొని చంద్రపూర్ అడవులలోనికి వేటకు వెళ్ళారు.

వజీర్ సుల్తాన్ టొబాకో కంపెనీ కార్మికసంఘంఎన్నిక

అధ్యక్ష పదవి శ్రీ జి. సంజీవరెడ్డి, శ్రీ ఎన్. సత్యనారాయణల పోటీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 7— వజీర్ సుల్తాన్ టొబాకో కంపెనీ పనివారల సంఘం ఎన్నికలు ఈ నెల తొమ్మిదవ తేదీ ఉదయం నుంచి జరపడానికి నిర్ణయించారు.

కార్యనిర్వాహక సభ్యులు, ఐ. ఎన్. టి. యు. సి. రాష్ట్ర శాఖ అధ్యక్షులు శ్రీ జి. సంజీవరెడ్డి, ఎ. ఐ. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. సత్యనారాయణరెడ్డి సంఘం అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్నారు.

రహస్య బ్యాలట్‌పై జరిగే ఈ ఎన్నిక కార్యక్రమాన్ని నిర్వహించడానికి సీనియర్ డిప్యూటీ లేబర్ కమీషనర్ రిటర్నింగు ఆఫీసరుగా వ్యవహరిస్తారు

షాబానో ఆగ్రా ఆగమనం

ఆగ్రా, జనవరి 7— ఇరాన్ రాజు పత్నీ మణి షాబానో నేటి ఉదయం జంషెడ్పూర్ నుంచి విమానంలో ఇక్కడకు వచ్చారు.

విమానాశ్రయం నుంచి అమె కారులో తాజమహాగ్ వద్దకు వచ్చారు.

అమెకు విమానాశ్రయంవద్ద ఆగ్రా డివిజన్ కమిషనర్ శ్రీ కె. కె. శర్మ, ఆగ్రా యూనివర్శిటీ వైస్-ఛాన్సలర్ శ్రీ కల్యాణ్‌దాస్ జైన్ ప్రభృతులు స్వాగతం చెప్పారు.

అమెకు పిల్లలు పుష్పగుచ్ఛాలను సమర్పించారు.

పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు అధ్యక్షుని నామినేషన్

కలకత్తా, జనవరి 6— పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ప్రఫుల్ చంద్రచుంబర్ మధ్యంతరం ఎన్నికలలో సీల్దా నియోజకవర్గం నుంచి పోటీ చేయడానికి నేటి ఉదయం తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.

మున్నెన్నడు కనీవినీ ఎరుగని స్థాయిలో నాగర్‌కోయిల్‌లో ఎన్నికల కోలాహలం

నాగర్‌కోయిల్, జనవరి 6— ప్రతిష్ఠాత్మకమైన నాగర్‌కోయిల్ పార్లమెంటరీ ఉపఎన్నికలో మొత్తం 5,04,507 మంది ఓటర్లలో కనీసం నాలుగు లక్షల మంది రేపు తేదీన ఓటింగ్‌లో పాల్గొనబోతున్నారు. బహుశా తమిళనాడు కాంగ్రెసు భవితవ్యాన్ని ఈ ఉపఎన

నరసరావుపేటలో మిల్లుల మూసివేత

బియ్యం ధరలు పెరగకుండా చౌక డిపోలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి) నరసరావుపేట, జనవరి 7—

ప్రభుత్వం ఉత్తర్వుల ననుసరించి, బియ్యం మిల్లులవారు ప్రభుత్వం నిర్ణయించిన రేటుకు బియ్యాన్ని సరఫరా చేయడం గిట్టుబాటు కాదని, ఇక్కడి మిల్లులను పనిచేయించడం నిలిపివేశారు.

కొత్త ధాన్యం మార్కెట్టులోకి రాగానే ధాన్యం రేటు పడిపోయినది.

రైతులు తమ అవసరాల నిమిత్తం ధాన్యాన్ని చౌక ధరలకు కూడా విక్రయింపవలసి వచ్చినది.

మిల్లులను మూసివేసిన తరువాత పట్టణంలో అదనంగా మరికొన్ని చౌక బియ్యం డిపోలను ఆర్.డి.ఓ. శ్రీ డి. జె. సాల్మన్ ఏర్పాటు చేశారు.

ఈకారణంగా కంట్రోల్ ధరలకు పాత బియ్యం విడిగా దొరుకుతున్నాయి.

ఆర్. డి. ఓ తీసుకున్న సత్వర చర్యకు ప్రజలు హర్షిస్తున్నారు.

ఆంగ్ల సాహిత్య చరిత్ర

శ్రీ గోపరాజు సాంబశివరావు రచన ఆవిష్కరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జనవరి 7—శ్రీ గోపరాజు సాంబశివరావు రచించిన "ఆంగ్ల సాహిత్య చరిత్ర" ఇంతకుముందు ఎవరూ తెలుగులో రచించలేదని, అది ఒక అత్యంతోపయోగకర గ్రంథమని శ్రీ విశ్వనాథ సత్యనారాయణ మొన్నసాయంత్రం ఇక్కడ ఆ గ్రంథాన్ని ఆవిష్కరిస్తూ ప్రశంసించారు.

గ్రంథ ప్రచురణకర్త నవజీవన్ బుక్ లింక్సు అధిపతి శ్రీ పి. రామకోటేశ్వరరావు స్వాగతం చెప్పారు.

శ్రీ కందుకూరి రామభద్రరావు ప్రసంగిస్తూ ఆంగ్ల సాహిత్యాన్ని ఆ జాతి ఆత్మకథగా భావించాలని, అందులో ఆనాటి ప్రతిభావంతుల లక్ష్యాలు కనిపిస్తాయని అన్నారు. ప్రసిద్ధులయిన ఆంగ్ల కవుల రచనల గురించిన చరిత్ర మన భాషలో వెలువడడం గర్వకారణమని అన్నారు.

గ్రంథకర్త శ్రీ గోపరాజు సాంబశివరావు మాటాడుతూ గ్రంథరచనకు ఎనిమిదిన్నర సంవత్సరాలు పట్టిందని 18 ఆంగ్ల కవుల రచనలను 22 అధ్యాయాలలో వ్రాయడం జరిగిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ రెండు వేల రూపాయలు ముద్రణకు సహాయం చేసినదని అన్నారు.

శ్రీ గోపరాజు లవణం మాటాడుతూ, వివిధ భాషల చరిత్రను తెనుగులో రచించడంవల్ల మానవవృష్టిని మరింతగా చేయగలదని అన్నారు.

సిటీబస్సులు, లారీలపై కేసులు

విజయవాడ, జనవరి 7—తాలూకా డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ రామారెడ్డి అధ్యక్షతన తాలూకా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కృష్ణారావు, కొండపల్లి సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ బి. కె. వి, జయవాడ సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ సి. రత్నభద్రరావు బస్సు, మోటు ఎడమటలంక, కృష్ణదేవ ప్రాంతాలనుంచి విజయవాడకు అధిక భారంగా వస్తున్న 60 మోటారు వాహనాలను పట్టుకొని కేసులు నమోదు చేశారు.

ఇటీవలగా విజయవాడ, పరిసరప్రాంతాలలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టుటకు పట్టణ, తాలూకా పోలీసు అధికారులు పట్టణంలో కృషి చేస్తున్నారు. ప్రజలుకూడా రోడ్డు నియమాలను పాటించి తమతో సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

గడ్డి లారీలలో ధాన్యం బస్తాల ఎగుమతి

స్పెషల్ డిప్యూటీ తాసిల్‌దారు లారీని వశపరచుకొన్న వైనం

విజయవాడ, జనవరి 7—ఒక వరిగడ్డి లారీలో 12 బస్తాల ధాన్యం గన్నవరం తాలూకా తలిపేండ్రపాలెం నుంచి మంగళగిరి తాలూకా నూతక్కి గ్రామానికి చేరవేస్తుండగా ప్రకాశం బరాజ్ వద్ద ప్రత్యేక డిప్యూటీ తహసీల్‌దారు శ్రీ ఎస్. ఎస్. అహ్మద్, ఆయన సిబ్బంది పట్టుకున్నారు.

లారీని, ధాన్యం బస్తాలను స్వాధీనపరచుకొని తాడేపల్లి పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు.

పురందర దాసు కీర్తనల పోటీలు

విజయవాడలో ఫిబ్రవరి రెండవ వారంలో నిర్వహణ

విజయవాడ, జనవరి 7 — ప్రతి సంవత్సరం విజయవాడ కన్నడ సేవా సంఘం నిర్వహించు "పురందర దాస" కీర్తనల పోటీలు ఫిబ్రవరి రెండవ వారంలో నిర్వహిస్తారు.

ఆంధ్రప్రదేశ్‌లోని 14 సంవత్సరాలు, 25 సంవత్సరాలు మధ్య వయస్కులగల ఔత్సాహిక కళాకారులు పాల్గొనవచ్చును.

వివరములకు కార్యదర్శి, కన్నడ సేవా సంఘం తెనేటివారి వీధి, హనుమాన్ పేట, విజయవాడ-3 కు వ్రాయవలెనని కార్యదర్శి తెలియజేస్తున్నారు.

సినిమా ప్రకటన బోర్డుల అపహరణ

విజయవాడ, జనవరి 7—విజయవాడ పట్టణంలో సినిమా ప్రకటన బోర్డులు అపహరించిన కారణంగా షేక్. మొహిద్దీన్ పేక్ మహబూబ్ అనే వారలకు ప్రత్యేక న్యాయమూర్తిగారి రైల్వే మేజిస్ట్రేట్ శ్రీ పటేల్ బి హుస్సేన్ అహమ్మద్ మూడేసి నెలల శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

అప్పారావుపేటకు ఆర్. టి. సి. బస్సులు

శాసనసభ్యుని చే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం, జనవరి 7—మొన్న శాసనసభ్యులు శ్రీ అల్లూరి కృష్ణారావు తాడేపల్లిగూడెం నుంచి ప్రస్తుతం మాదవరం వంకాయల బస్సు సౌకర్యాన్ని అప్పారావుపేట గ్రామంవరకు చేసిన పొడిగింపుకు ప్రారంభోత్సవం చేశారు.

అప్పారావుపేటలో జరిగిన బహిరంగ సభలో శ్రీ కృష్ణారావు ప్రసంగిస్తూ, ఆంధ్రప్రదేశ్ రోడ్డురవాణా సంస్థ తాడేపల్లిగూడెంవారు చేస్తున్న సేవలను కొనియాడారు.

తాడేపల్లిగూడెంనుంచి అనంతపల్లి బస్సు రూటువల్ల ఇటు ప్రజలకు ప్రయోజనం కలగడమేకాక, అటు సంస్థకు కూడ మంచి ఆదాయం లభిస్తున్నదని ఆయన తెలిపారు.

పథకు నల్లజర్ల సమితి ప్రెసిడెంటు శ్రీ కంతమని శ్రీనివాసరావు అధ్యక్షత వహిస్తూ, అప్పారావుపేట గ్రామానికి పట్టు భక్తి సౌకర్యం కలిగించేనిమిత్తం తిగిన చర్యలు గైకొంటున్నామన్నారు.

నల్లజర్ల బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ ఎం వి, ఎస్, సూర్యనారాయణరాజు కూడా మాట్లాడారు.

డిపో మేనేజరు మాట్లాడుతూ, తాడేపల్లిగూడెం నుంచి అనంతపల్లికి మరొక బస్సును ఏర్పాటుచేస్తామన్నారు.

ఎంపీపీ సర్పంచ్ శ్రీ గర్లపాటి రామదాసు అతిథులకు తొలుత స్వాగతం ఎలికారు.

కోస్తా జిల్లా గ్రామాలలో వ్యవసాయాభివృద్ధికి ఆంధ్ర బ్యాంకి దోహదం

బందరు సభలో శ్రీ కె. గోపాలరావు వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) బందరు, జనవరి 7—

నూతనంగా ఏర్పడిన బ్యాంకులపై సామాజిక అజమాయిషీ విధానం కింద వ్యవసాయం, చెరకు, పొగాకు ఉత్పత్తిదారులకు పెట్టుబడి పెట్టడంద్వారా ఆంధ్రబ్యాంకి తన 50బ్రాంచీలతో ఇకనుంచి కృష్ణా, గుంటూరు, ఉభయ గోదావరి జిల్లాల గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకింగ్ వసతులను పెంచగలదని, శ్రద్ధ వహించగలదని బ్యాంకి అధ్యక్షులు, చీఫ్ ఎగ్జిక్యుటివ్ శ్రీ కె. గోపాలరావు ఇక్కడ వెల్లడిచేశారు.

బ్రిటన్‌లో పనిచేస్తున్నట్టుగానే మార్కెట్ లేక సాండీ బ్రాంచిల ద్వారా గ్రామీణ బ్యాంకులను వ్యాప్తి చేయడం, బ్యాంకింగ్ వసతులను పేలాది గ్రామాలకు కలుగజేయడం, ఎనిమిది బ్రాంచిలకు ఒక బృందంగా సిబ్బంది పని చేయడం గురించి ఆయన వివరించారు.

వేరువేరు ఋతువులలో రైతులకు బ్యాంకు పైము అనుకూలంగా వుండాలని ఆయన అన్నారు.

చిన్న తరహా బట్టల వ్యాపారస్తులను కాదని పెద్ద మిల్లులకు పెట్టుబడులు పెట్టడం అసమంజసమని, పన్నకారు వ్యాపారస్తులకు అప్పులు ఇవ్వడం సముచితమని ఆయన ఉద్ఘాటించారు.

ఆంధ్ర బ్యాంకికి బందరు జన్మస్థలం కనుక తనకు మందరి ఇచ్చిన ఆహ్వానం బ్యాంకిపట్ల వారికిగల వాత్సల్యానికి చిహ్నమని శ్రీ గోపాలరావు కృతజ్ఞత తెలియజేశారు.

తొలుత శ్రీ మునుమూరి జగన్నాథరావు ఆహ్వానవచనం సమర్పిస్తూ, బ్యాంకికిమాతృస్థలమైన బందరువల్ల, స్థానిక పరిశ్రమలకు, వ్యాపారానికి ఎరవతి సౌకర్యాలు కలుగజేయడంద్వారా అభిమానం చూపించవలసిందని కోరారు.

శ్రీ ఆర్. డి. ఎస్, నరసింహమూర్తి వందన సమర్పణ చేశారు.

రైతులకు అప్పులు

"రైతులకు లభించిన మొత్తం 2 వేల మూడు వందల కోట్ల రూపాయల అప్పులో బ్యాంకులు, సహకార సంస్థలు, ప్రభుత్వ పరంగా మూడు వందల కోట్ల రూపాయలు మాత్రమే లభించింది. వడ్డీ వ్యాపారస్తులవలన రెండు వేల కోట్ల రూపాయల అప్పు రైతులు పొందారు. అయితే రైతులకు అప్పు పెట్టింది కూడా సహకారోద్యమంవలన అప్పులను పొందిన పెద్దపెద్ద భూస్వాములే. కావలసినదంతా ఈ పెద్ద భూస్వాముల ఆర్థిక పనరులను బ్యాంకులకు మరలించి రైతాంగానికి బ్యాంకింగ్ వసతులు సమకూర్చాలి" అని శ్రీ గోపాలరావు అన్నారు.

విస్తృత పాయంత్ర స్థానిక రోటరీక్లబ్బులో "బ్యాంకులపై సామాజిక అజమాయిషీ" అన్న అంశంపై ప్రసంగిస్తూ అలాఅన్నారు.

గ్రామీణ బ్యాంకులు గ్రామాలలో సహకార సంస్థలను అభివృద్ధి చేయగలతవి అన్నారు.

గ్రామీణ బ్యాంకుల ప్రాధాన్యతపై ఆయన వక్కాణించారు.

ప్రభుత్వానికి, రిజర్వు బ్యాంకికి, వివిధ రంగాలకు అప్పులు సమవిధంగా కేటాయించడం. ఇవ్వడంలో ప్రాధాన్యత మున్నగు విషయాలపై సలహాలు విచ్చేందుకు జాతీయ పరిషత్ సంఘం ఏర్పడినదని శ్రీ గోపాలరావు చెప్పారు.

కడచిన ప్రణాళికలో రెండువేల రూపాయలకు పైగా అప్పులు ఇవ్వడం ద్వారా బ్యాంకింగ్ పద్ధతులు పరిశ్రమలకు బాగా తోడ్పడినవని ఆయన అన్నారు.

గ్రామీణ బ్యాంకింగ్, లఘు పరిశ్రమలు మున్నగు విషయాలపై సముచితమైన పరిజ్ఞానంతల సిబ్బందిని పెంచవలసిన అవసరంపై బ్యాంకి అధ్యక్షులు శ్రీ గోపాలరావు వక్కాణించారు.

గ్రామీణులలో దుబారాను తగ్గించి పొదుపును ప్రోత్సహించడానికి బ్యాంకులు విప్లవాత్మకమైన ఉత్సాహంతో పనిచేయాలని ఆయన అన్నారు.

ఈ సమావేశానికి రోటరీ అధ్యక్షులు డాక్టర్ టి. టి. వి. సుబ్రహ్మణ్యేశ్వరరావు అధ్యక్షత వహించారు.

సభికులకు శ్రీ పి. జగన్మోహనరావు స్వాగతం చెప్పారు.

ఒకప్పుడు రోటరీక్లబ్బు జిల్లా గవర్నరుగా పనిచేసిన ముఖ్య అతిథి శ్రీ గోపాలరావును శ్రీ ఎస్. శ్రీధరం పరిచయం చేశారు.

శ్రీ టి. వెంకటరావు వందన సమర్పణ చేశారు.

'చిత్తశుద్ధితో ప్రజాసేవ'

రాజమండ్రి లయన్స్ క్లబ్బులో హితవు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, జనవరి 7— చిత్తశుద్ధితో ప్రజాసేవ చేయవలెనని మొన్న ఇక్కడ లయన్స్ డిస్ట్రిక్టు గవర్నరు శ్రీ ఎ. దామోదర పాయ్ హితవు ఎలికారు.

మొన్న స్థానిక హోటల్ అప్సర అడిటోరియంలో లయన్సు ఇంటర్నేషనల్ 304-ఎస్. 2 జిల్లా ప్రాంతీయ మహాసభ డిస్ట్రిక్టు డిప్యూటి గవర్నరు శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి అధ్యక్షతన జరిగినది. డాక్టరు ఎన్. రంగయ్య చౌదరి ఆహూతులను ఆహ్వానించగా ఆహ్వాన సంఘం అధ్యక్షులు శ్రీ ఎస్. రామచంద్రరావు స్వాగతం ఎలికారు.

శ్రీ శ్రీనివాసులురెడ్డి సంఘంలోని వివిధ రంగాలలో శక్తిసామర్థ్యాలుగల వారివిషయంలో చేర్చుకోవడం ద్వారా, అర్హులకు సేవచేయడం ద్వారా క్లబ్బు ప్రతిష్ఠ ప్రజల దృష్టిలో పెరిగేట్టు చేయవలసినదని, శ్రీయుతులు ఎస్. జోగారావు, పి. వి. రాజు, వి. పరాత్పరరావు, డి. సుబ్బారావు, ఎస్. ఇ. బర్డర్, ఎ. వెంకట్రాయుడు, ఎం. ఆర్. శ్రీపాదరావు, యు. రఘురాం, కె. అప్పారావు, ఎస్. రామచంద్రరావు ప్రభృతులు క్లబ్బు వివిధ కార్యక్రమాల గురించి మాట్లాడారు.

1965-66 లో ఉత్తమ క్లబ్బుగా ఎన్నికయిన విజయవాడ లయన్సు క్లబ్బుకు జిల్లా బ్యానరు అవార్డును జిల్లా గవర్నరు శ్రీ పాయ్ శ్రీ పి. నారాయణరావుకు బహూకరించారు.

సభాకార్యదర్శి డాక్టరు వాసిరెడ్డి ప్రభాకరరావు వందన సమర్పణం కావించారు.

గోదావరి గట్టుమీద లయన్సు క్లబ్బు నిర్మించిన "హాంగింగ్ గార్డెన్సు"కు కూడా ఆయన ప్రారంభోత్సవం కావించారు.

వార్షికోత్సవం

రాజమండ్రి లయన్సు క్లబ్బు ఆరవ వార్షికోత్సవం హోటలు అప్సర అడిటోరియంలో క్లబ్బు ప్రెసిడెంటు శ్రీ ఎస్. రామచంద్రరావు అధ్యక్షతన జరిగినది. శ్రీ ఎస్. జోగారావు ముఖ్య అతిథి శ్రీ ఎ. దామోదర పాయ్‌ని సదస్యులకు పరిచయం చేశారు. డాక్టరు ఎస్. శ్రీనివాసులురెడ్డి ఇతర పూర్వ నుంచి వచ్చిన లయన్సు క్లబ్బు కార్యకర్తలను పరిచయంచేశారు.

శ్రీ బి. సూర్యనారాయణమూర్తి జాతీయ జండా అభివందనచేశారు. కార్యదర్శి డాక్టరు వి. ప్రభాకరరావు క్లబ్బు వార్షిక వివేదికను సమర్పించారు.

శ్రీయుతులు వి. ఎస్. రాంబాబు, దేశిన చెల్లారావు, ఎ. రాజేశ్వరరెడ్డి ప్రభృతులు క్లబ్బు కొత్త సభ్యులుగా ప్రమాణస్వీకారం చేశారు.

"బ్యారక్టరు క్విజ్రినిస్" అనే విషయం గురించి జరిగిన గోష్ఠిలో శ్రీ యుతులు ఎస్. జానకిరామశాస్త్రి, ఆర్. ఎం. చల్లా, డాక్టరు శ్రీనివాసులురెడ్డి ప్రభృతులు పాల్గొన్నారు. వ్యక్తిగతంగా ప్రతివారు నైతిక జీవితానికి అలవాటుపడితే సమాజం దానంతట అదే బాగుపడుతుందని వారు చెప్పారు.

శ్రీ కె. నాగేశ్వరరావు వందన సమర్పణం కావించారు.

మధిరలో మంత్రి శ్రీ శీలం సిద్ధారెడ్డి కార్యక్రమం

మధిర, జనవరి 7— ఖమ్మం జిల్లా మధిరలో రాష్ట్ర నీటి పారుదల, గిరిజన శాఖల మంత్రి శ్రీ శీలం సిద్ధారెడ్డికి ఛాంబర్ ఆఫ్ కామర్సువారు 12 వ తేదీన సన్మానం చేయనున్నారు.

ఆ సందర్భంగా కృష్ణా జిల్లా కాంగ్రెసు ప్రెసిడెంటు, శాసనసభ్యులు శ్రీ రేవాల బుచ్చిరామయ్యశ్రేష్ఠికి స్థానిక శాసనసభ్యులు శ్రీ దుగ్గినేని వెంకయ్యకు కూడా సన్మానం చేస్తారు.

శ్రీ సిద్ధారెడ్డి మదువల్లె, శిరిపురం గ్రామాలలో బహిరంగసభలలో పాల్గొంటారు.

స్థానిక తాలూకా టూమితనఖా బ్యాంకిలో శ్రీ సిద్ధారెడ్డి తైలవర్ణ చిత్రపటావిష్కరణ కార్యక్రమంలో కూడా పాల్గొంటారు.

పోడూరి సీతారామారావు మృతి

విజయవాడ, జనవరి7—డాక్టర్ పోడూరి సీతారామారావు అకాల మరణానికి ఇక్కడ డాక్టర్ సంబూరి హనుమంతరావు అధ్యక్షతన సభ జరిగినది.

శ్రీయుతులు కమ్మంమెట్టు విష్ణువర్ధనరావు, కె. వి. ఎస్. అవధాని, కవిరాజ మోహన్ ప్రసంగించారు.

అమలాపురానికి మంచినీటి పథకం

అమలుకు పురపాలక సంఘం సంకల్పం

అమలాపురం, జనవరి 7—

అమలాపురం పురపాలక సంఘం 1968-69వ సంవత్సరపు రివైజ్డు బడ్జెట్, 1969-70వ సంవత్సరపు బడ్జెట్ అంచనాలను ఇటీవల కౌన్సిల్ తన సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించింది.

సమావేశానికి పురపాలక సంఘం అధ్యక్షులు శ్రీ నల్లా రెడ్డియాయుడు అధ్యక్షత వహించారు.

పురపాలక సంఘం ఆదాయ వ్యయాల ప్రకారం ఆదాయంలో పెరుగుదల లేదుగాని వ్యయం మాత్రం ప్రతిసంవత్సరం పెరుగుతున్నది.

ఆదాయం రావలసిన వనరులు ప్రతి సంవత్సరం తగ్గిపోతున్నాయి

1968-69లో మొత్తం ఆదాయం రు. 33,010 రాగా, 1969-70 లో 22,920 రూపాయలు అయింది.

ప్రాథమిక విద్య కాకుండా ఇతరంగా విద్యా విషయాలపై 68-69 లో 69,840 కాగా, 69-70 లో 22,460 రూపాయలు.

69-70 సంవత్సరంలో విద్యారంగానికి ఖర్చు తగ్గడానికి కారణం లక్ష రూపాయలు గ్రాంటు లభించగలదని ఆశించడమే.

వినోదపు పన్నువలన 1968-69 లో రెండు లక్షల 21 వేలు రాగా 69-70 కి రెండు లక్షల 32 వేలు లభించగలదని ఊహించబడింది.

జీవిత భీమాసంస్థ నుంచి లభించిన పది లక్షల రూపాయల అప్పుకాను రెండు లక్షలతో మంచినీటి పైలట్ పథకాన్ని ప్రారంభించాలని సంకల్పించబడింది.

మధిరలో ఐదుగురు విద్యార్థుల సస్పెన్షన్

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మధిర, జనవరి 7— ఇక్కడి జిల్లా పరిషత్తు హైస్కూలులో ఉపాధ్యాయిని పట్ల విద్యార్థుల దౌర్జన్యం సందర్భంగా గత రెండు రోజులు పేరెంట్సు కమిటీ సమావేశాన్ని ఏర్పాటుచేసి తగిన నిర్ణయం ఏమీ చేయకపోవడం వలన ఉపాధ్యాయులు అయిదుగురు విద్యార్థులను ప్రెసిడెంటు, సెక్రటరీలతో సహా, పాఠశాల నుంచి సస్పెండ్ చేశారు.

విద్యార్థి సంఘం ప్రెసిడెంటు శ్రీ ఎ. వాసుదేవరావు విద్యార్థుల సమావేశంలో మాట్లాడుతూ ఉపాధ్యాయులలర్య శోచనీయమని, ఒకే వర్గంతో సంప్రతించి ఈ చర్య గైకొనడం పక్షపాత వైఖరి అని, విద్యార్థులలో జరిగిన విషయం గురించి పట్టి సమావేశం జరుపక విద్యార్థులందరిని బైటకు పంపి పోలీసులను కాపలా వుంచడం అన్యాయమని చెబుతూ, పై అధికారులు వెంటనే సరయినచర్య తీసుకొనవలసిందిగా కోరారు.

వెనుకబడిన తరగతుల దర్యాప్తు సంఘం తెనాలి రాక

సాక్ష్యాల సేకరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, జనవరి 7— రాష్ట్ర వెనుకబడిన తరగతుల దర్యాప్తు సంఘం గుంటూరుజిల్లా పర్యటన సందర్భంలో ఇటీవల ఇక్కడికు వచ్చింది.

ఆర్.డి.ఓ. ఆఫీసులో వెనుకబడిన తరగతులకు చెందిన 20 సంఘాలు సమర్పించిన వినతిపత్రాన్ని దర్యాప్తు సంఘం స్వీకరించి సాక్ష్యాలను నమోదుచేసింది.

ఈ దర్యాప్తు సంఘంలో శ్రీయుతులు టి. నాగేశ్వరరావు, పై. నాథుషణం, ఎస్. లింగయ్య, పిహెచ్. రాజేశ్వరరావు, పి. లక్ష్మణరావు, టి. శ్రీరాములు సభ్యులుగా వున్నారు.

వెనుకబడిన తరగతులలో చేతి పనులు చేసుకొనే కులాలవారికి తగిన రక్షణ, నదుపాయాలు కల్పించడానికి వలసిన విధులు మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వంలో ప్రత్యేక శాఖ ఒక దానిని ఏర్పాటుచేయాలని, ప్రత్యేక ఆర్థిక సంస్థను నెలకొల్పాలని అఖిల భారత రజక సంఘం అధ్యక్షులు శ్రీ వి. వెంకటేశ్వర్లు సూచించారు.

శ్రీయుతులు గోకరకొండ వారాయణ, తాడిబోయిన మల్లయ్య, ఆర్ లాల్‌నాయక్ విడియాల కోటిబసవయ్య, ధరణికోట రామలింగేశ్వరరావు, నైనారపు రామయ్య, ఎం. రాఘవయ్య ఈ దర్యాప్తు సంఘానికి వినతిపత్రాలు సమర్పించారు.

గవర్నమెంటు లాటరీలు

రు 20,00,000 లను 1,500 ప్రయోజనాలు వంతాలు, కేరళ, హర్యానా, నైహతి గవర్నమెంటు లాటరీలు టిక్కెట్టు 1కి రు 1.20; 2 టిక్కెట్లు రు2-20; 3 టిక్కెట్లు రు 3-10; రాజస్థాన్, పశ్చిమ బెంగాల్ గవర్నమెంటు లాటరీలు టిక్కెట్టు 1కి రు2-20; 2 టిక్కెట్లు రు 4-20; 3 టిక్కెట్లు రు 6 00; మీకు కావలసిన టిక్కెట్లకు ఈ దిగువ అడ్రసుకు మనియార్డర్లు పంపండి.

వి. రామకృష్ణ, డిస్ట్రిబ్యూటరు
పాలూరు, శ్రీకాకుళం జిల్లా: ఎ. పి.

ఆకాశవాణి

గురువారం, జనవరి 9

విజయవాడ

357 మీ (840 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం. 6.10భక్తిరంజని. 6.40ఆంగ్లంలో వార్తలు 6.45మాకిముకావళి. 6.50 పొలం పనులు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీత శిక్షణ, 7.30 సంస్కృతపాఠం, 7.45 సుబ్బరసంగీతం, 8.15 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 క్లారినెట్, 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.4 పసిడివంటలు, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 5.30 మొహమద్ ఖాన్. సాహెబ్; క్లారినెట్, 5.55 స్థానికప్రకటనలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 గ్రామ క్షేమ 6.30 చిత్రతరంగిణి - ఫిల్మ్ సంగీతం, 7.00 తెలుగులో వార్తలు, 7.15 వంటసీమలు, 7.45 లలిత సంగీతం 8.00 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 8.15 రేడియో న్యూస్‌రీల్, 9.00 ఆంగ్లంలో వార్తలు. 9.15 లలితసంగీతం 9.30త్యాగరాజ ఆరాధనోత్సవము, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 జన గణ మన ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6.30 వందేమాతరం 6.40 భక్తిరంజని, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీతశిక్షణ, 7.30 సంస్కృతపాఠం, 7.45 వాద్యసంగీతం, 7.55 సూక్తిముక్తావళి, 8.15 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 వి. పరస్వతి : వీణ 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.40 చిత్రవీణ, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 5.55 స్థానిక ప్రకటనలు, 6.00 ఆంగ్లంలోవార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.25 ముఖ్య ప్రకటనలు, 6.30 బాలవిహార్, 7.00 తెలుగులో వార్తలు, 7.15 పురాణ కాలక్షేపం 7.30 లలిత సంగీతం 8.45 జాన పద గేయాలు, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.30 త్యాగరాజ ఆరాధనోత్సవం 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 వాతావరణ సూచన జనగణ మన ప్రసారసమాప్తి.

హైదరాబాద్-బి

238 మీ (1060 కిలోసై)

ఉ॥ 6.30 వందేమాతరం 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సుగంధసంగీతం॥ 2.00 శాస్త్రీయసంగీత్, 2.10 ఉర్దులో వార్తలు, 2.50 సుగంధసంగీత్, రా॥ 8.00 శాస్త్రీయసంగీత్ 8.15 రేడియో న్యూస్ రీల్, 9.00 చిత్రపటాలు, 9.15 ఉర్దూలోవార్తలు, 10.50 జన గణ మన ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం - మంగళగానం 6.40 ఆంగ్లంలో వార్తలు, 7.00 వాద్య సంగీతం, 8.30 త్యాగరాజ ఆరాధనోత్సవం 10.55 ఆంగ్లంలో వార్తలు, 12.00 జానపద గేయాలు 12.15 వాద్య సంగీతం. 1.30 చిత్రగానం, 1.45 వాద్య గోష్ఠి, సా॥ 4.00 త్యాగరాజ ఆరాధనోత్సవం, 7.30 వ్యవసాయదారులకు, 8.00 చిత్రగానం 8 30 వాద్య సంగీతం 12.00 జనగణమన ప్రసార సమాప్తి.

మద్రాసు-బి

211.3 మీ (1420 కిలోసై)

ఉ॥ 6.55 వందేమాతరం-మంగళధ్వని, 7.00 తెలుగులో వార్తలు,7.15 సంగీతమంజరి. 7.30మద్రాసువిలె, 8.15ఆంగ్లంలో వార్తలు, మ॥ 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 6.00 ఆంగ్లంలోవార్తలు, 6.05 మద్రాసువిలె, 6.15 కార్యక్రమ వివరణ, 6.30 మహిళా మండలి, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీతోత్సవం. 8.30 చిత్రగానం, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 ఢిల్లి, మంచిరిలే, 10.00 రేడియో న్యూస్‌రీల్, 10.10 చిత్రగానం 10.30 ఆంగ్లంలో వార్తలు. 10.35 వాతావరణ సూచన, జనగణమన ప్రసార సమాప్తి.

తెనాలిలో హిందీ ప్రేమీ మండలి రజితోత్సవం

18, 19 వ తేదీలలో జరపడానికి సన్నాహాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, జనవరి 7—స్థానిక హిందీ ప్రేమీ మండలి మహావిద్యాలయం రజత జయంత్యుత్సవం 18,19వ తేదీలలో జరుగుతుంది. రాష్ట్ర విద్యాశాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు సభకు అధ్యక్షత వహిస్తారు. మద్యనిషేధ శాఖమంత్రి శ్రీ వెలిగళ్ళ సత్యనారాయణరావు ప్రారంభోత్సవం చేస్తారు.

సుప్రసిద్ధ హిందీకవి రామధారి సింహ "దినకర్", పార్లమెంటు సభ్యులు గంగాశరన్ సింహ, ఒరిస్సా రాష్ట్ర మంత్రి నిత్యానంద మహాపాత్రో, స్వామి రామానంద తీర్థ, మోటూరి సత్యనారాయణ, తుమ్మల సీతారామమూర్తి, పుట్టపర్తి నారాయణాచార్యులు, డాక్టరు సి. నారాయణరెడ్డి తదితర ప్రముఖ పండితులు, కవులు పాల్గొంటారు.

ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల సమావేశం, ఆంధ్రప్రదేశ్ హిందీ మహాసభ, హిందీ తెలుగు కవుల సమ్మేళనం, భారతీయ భాషా సమ్మేళనం, ప్రచారక సమ్మేళనం, జయంతి సంచిక ప్రచురణ, సాంస్కృతిక ప్రదర్శనలు జరుగుతాయి.

విరాళాలు సేకరించి రు. 36 వేల ఖర్చులో నిర్మించిన రెండంతస్తుల భవనానికి ప్రారంభోత్సవం జరుగుతుంది.

హిందీ ప్రచారానికి తమజీవితాలను అంకితం చేసిన కొందరు పాత హిందీ ప్రచారకులకు సన్మానం జరుగుతుంది.

ఈ కిందివారితో రజత జయంతి ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటుచేశారు: అధ్యక్షులు: శ్రీ వెలిచోలు సీతారామయ్య, ఉపాధ్యక్షులు: శ్రీ రెడ్డిపత్తుల రామిరెడ్డి, శ్రీ గుంటూరు రాజేశ్వరరావు, శ్రీ నన్నపనేని లింగారావు, డాక్టరు చలసాని మాధవరావు, శ్రీ పొత్తూరి వెంకటరత్నం, కార్యదర్శులు: శ్రీ బోయపాటి నాగేశ్వరరావు, శ్రీ గుళ్ళపల్లి సత్యనారాయణ, శ్రీ మోటూరి సూర్యప్రకాశరావు.

ఆంధ్రజ్యోతి

సచిత్ర వార పత్రిక

సంక్రాంతి ప్రత్యేక సంచిక ఆకర్షణలు

17-1-69 80 పేజీలు వెల: 50 పైసలు

* కథలు *

పిపీలికం — శ్రీ రాచకొండ విశ్వనాథశాస్త్రి
చిల్లుల కంబళి — శ్రీ బొమ్మిరెడ్డివల్లి సూర్యారావు
కొయ్య బొమ్మలు, కొయ్య చేగోడీలు — శ్రీ మారి చాగంటి
తులసి
మేఘ మల్లారి — (బెంగాలీ మూలం) విభూతి భూషణ్ వందోపాధ్యాయ్ (తెలుగు-చైతన్య)

* సీరియల్స్ *

నైమిశారణ్యం — శ్రీ యస్. ఆర్. నంది
విరామం — శ్రీ అంగర వెంకట కృష్ణారావు
జేబులో బొమ్మ — శ్రీ అబద్ధాల సత్యారావు

* నాటిక *

ఇచ్చట మందులు అమ్మబడును — శ్రీ పొడుగు సుందరరావు

* సినిమా *

నేనూ-నా జీవితం — సత్యసమ్రాట్ శ్రీ అక్కినేని నాగేశ్వరరావు

అహింసామూర్తుల అమర గాథలు, చంద్రాలోకనం కార్టూన్లు, ఇల్లాలి ముచ్చట్లు, యమునాతీరే, రేడియో రివ్యూ, సంక్రాంతి గేయాలు, ముచ్చటైన ముగ్గులతో...

ముందుగా మీ కాపీకై ఏజెంటును అడగండి.

అటవీ శాఖ సహాయ ఉద్యోగులకు బహుమతి ప్రదానం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 7— అడవులలో జరిగే నేరాలను దర్యాప్తు చేయడంలో శ్లాఘనీయమైన సేవను చేసిన అటవీశాఖకు చెందిన ఈ క్రింది సహాయ ఉద్యోగులకు నగదు బహుమతులను ప్రదానం చేశారు. జి. దేవదాస్‌రెడ్డి. కె. శాంతిరెడ్డి వి. అల్లా బిక్షాన్. దేవసహాయం. వై. గంగులు. ఎ. అతుల్లా.

గుజరాత్‌లో చలిగాడ్పులు

తొమ్మిది మంది మృతి

అహ్మదాబాద్, జనవరి 7—గుజరాత్‌లో చలిగాడ్పుల మూలంగా తొమ్మిది మంది మరణించినట్టు తెలుస్తున్నది.

అహ్మదాబాద్‌లో అయిదుగురు సౌరాష్ట్ర కచ్ ప్రాంతాలలో నలుగురు చలిగాలి తీవ్రతకు మరణించినట్టు వార్తలు తెలుపుతున్నాయి.

కమ్మ విద్యార్థి వసతి గృహ సహాయక సంఘం

నోటీసు

కమ్మ. విద్యార్థి వసతి గృహ సహాయక సంఘముయొక్క సర్వసభ్య సమావేశము ది 14-1-1969 మంగళవారం సాయంత్రం 5 గంటలకు జరుగును. కాన సభ్యులెల్లరు తప్పక విచ్చేయ ప్రార్థితులు.

(సం) జి. పూర్ణచంద్రరావు,
కార్యదర్శి.

ఆంధ్రప్రదేశ్‌లోని గోధుమ ఉత్పత్తుల వినియోగదారులకు

ఆంధ్రప్రదేశ్ రోలర్ ఫ్లోర్ మిల్స్ ఇందుమూలంగా వినియోగదారులకు తెలియజేయునదేమనగా వారికి అవసరమైన మైదా, రవ్వ, అట్టా మరియు తవుడు ఎక్స్ మిల్లులు లేదా ఎక్స్ పంపిణీదారుల స్టాకుగా, రిటైలుగా సరఫరా చేయబడును.

వినియోదారులు, సమీపముగానున్న మిల్లు లేదా వారి పంపిణీదారులను తమకు కావలసిన సరుకుల కొరకు సంప్రతించవచ్చును

1. హైదరాబాద్ రోలర్ ఫ్లోర్ మిల్సు కో లిమిటెడ్, హైదరాబాద్
2. ఆంధ్రా రోలర్ ఫ్లోర్ మిల్సు, హైదరాబాద్.
3. ఉషా ఫ్లోర్ అండ్ జనరల్ మిల్సు లిమిటెడ్, హైదరాబాద్
4. ఈస్ట్‌కోస్ట్ ఫ్లోర్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, గుంటూరు.
5. విశాఖ ఫ్లోర్ మిల్స్, విశాఖపట్టణం.
6. అరుణా రోలర్ ఫ్లోర్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, తాడేపల్లిగూడెం.

కరీంనగర్ జిల్లాలో వ్యవసాయపు పనులకు 771 విద్యుచ్ఛక్తి కనెక్షన్లు

కరీంనగర్, జనవరి 7—

కరీంనగర్ జిల్లాలో గ్రామీణ వ్యవసాయానికి కొత్తగా ఏర్పాటు చేసిన 771 విద్యుచ్ఛక్తి కనెక్షన్లను జిల్లా కలెక్టర్ శ్రీ ఎల్. మాలకొండయ్య జిల్లా రైతులకు "నూతన సంవత్సరం కానుక" అని తెలియజేశారు.

కరీంనగర్ జిల్లా అభివృద్ధి మండలి జిల్లా కలెక్టర్ శ్రీ ఎల్. మాలకొండయ్య అధ్యక్షతన సమావేశమై గత డిసెంబర్ నెలలో గ్రామీణ వ్యవసాయానికి ఏడు వందల యాభై విద్యుచ్ఛక్తి కనెక్షన్లు పొందాలని తీర్మానించింది. ఆ నెలలోనే డివిజనల్ ఇంజనీరు శ్రీ డి. బలరామరెడ్డి, ఆయన సిబ్బంది ప్రజల సహకారంతో ఈ లక్ష్యాన్ని అధిగమించి 775 కనెక్షన్లను ఏర్పాటు చేశారు. డివిజనల్ ఇంజనీర్లకు(విద్యుచ్ఛక్తి.) ఈ కృషిలో పాల్గొన్న వారందరికి అభినందనలు తెలియజేస్తూ ఈ విద్యుచ్ఛక్తి కనెక్షన్లు జిల్లాలోని వ్యవసాయదారులకు "నూతన సంవత్సర బహుమతి" అని కలెక్టర్ అభివర్ణించారు.

పంపుసెట్ల విద్యుద్దీకరణలో రికార్డు అధిగమనం

గంగాధరబ్లాక్ నందగిరి గ్రామం విద్యుద్దీకరణ సందర్భంలో కరీంనగర్ డివిజనల్ ఇంజనీరు శ్రీ బి. బలరామరెడ్డి ప్రసంగిస్తూ ఈ ఎత్తకం యాభై శాతం స్వచ్ఛంద శ్రమదానం డిపార్టుమెంటుకు నగదు ఋణం ప్రాతిపదికపై ఏర్పాటు చేశారని తెలియజేశారు.

ఇరిగేషన్ బావి విద్యుచ్ఛక్తి పంపుసెట్టు ఒకదానికి ప్రారంభోత్సవం చేస్తూ ఈ పంపుసెట్లకు విద్యుద్దీకరణ గావించడంలో ఆంధ్రప్రదేశ్ మొత్తంమీద కరీంనగర్‌జిల్లా రికార్డును అధిగమించిందని, డిసెంబర్ నెలలో 160 సెట్లకు ఇట్టి సౌకర్యం కలిగిందని తెలిపారు.

గత ఏప్రిల్ నెలనుంచి సంవత్సరం అంతంవరకు విద్యుద్దీకరణ గావించిన 18 గ్రామాలలో 12 స్వచ్ఛంద ఋణ పథకంపై ఈ సదుపాయాన్ని చేకూర్చుకొనగలిగినవని ఇటువంటి స్వచ్ఛంద ఋణ, శ్రమదాన కార్యక్రమాలద్వారా విద్యుద్దీకరణను పటుత్వం ప్రోత్సహిస్తుందని శ్రీ రెడ్డి వివరించారు.

జిల్లాలో గత ఏప్రిల్ నెల నుంచి 2500 పంపుసెట్లుతో పాటు మొత్తం పదివేల 891 పంపు సెట్లకు విద్యుత్తు సౌకర్యం ఏర్పాటయిందని అయన తెలియజేశారు.

సభకు గంగాధర సమితి ప్రెసిడెంటు శ్రీ వి. తిరుపతిరావు అధ్యక్షత వహిస్తూ. గ్రామస్థుల స్వచ్ఛంద శ్రమదానాన్ని ప్రశంసించారు.

నందగిరి సర్పంచ్ శ్రీ కె. వీరారెడ్డి వందన సమర్పణ చేశారు.

జిల్లా సంయుక్త సిబ్బంది సంఘం వార్షికోత్సవం

జిల్లా కలెక్టర్ శ్రీ ఎల్. మాలకొండయ్య అధ్యక్షతన కరీంనగర్ జిల్లా సంయుక్త సిబ్బంది సంఘం వార్షికోత్సవం జరిగింది.

ఈ సందర్భంగా అన్ని తరగతుల సిబ్బందికి సంబంధించిన ఇంక్రిమెంట్లు, జీతాల బకాయి విద్యాసౌకర్యాలు, పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలలో మినహాయింపులు మొదలైన సమస్యలను సమీక్షించారు.

సిబ్బంది సంఘం గత సంవత్సరంలో పాటించిన సత్ప్రవర్తనలు ఎస్. జి. ఓలు. నాల్గవ తరగతి ఉద్యోగుల తరపున ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు సంతృప్తి వెల్లడించారు.

యూనిట్ టోర్నమెంటుకు ప్రారంభోత్సవం

కరీంనగర్, జనవరి 7— కరీంనగర్ సమితి అధ్యక్షులు శ్రీ ఇ. గోపాలరావు సంగం వద్ద యూనిట్ టోర్నమెంటుకు ప్రారంభోత్సవం చేశారు. సంగం అవార్డ్ పైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ అయన ప్రశంసించారు.

సభకు బి.డి.ఒ. శ్రీ ఎల్. విశ్వనాథం అధ్యక్షత వహించారు.

ఈ టోర్నమెంట్సులో తొమ్మిది పాఠశాలలు పాల్గొంటున్నవని టోర్నమెంటు కమిటీ అధ్యక్షులు శ్రీ వీరాస్వామి తెలియజేశారు.

విద్యా విస్తరణాధికారి శ్రీ పి. రుక్మాంగధరరావు కూడా సభకు హాజరయ్యారు.

కోపరేటివ్ బ్యాంకి సిబ్బంది క్లబ్

మంత్రి శ్రీ సిద్దారెడ్డిచే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 7—నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ శీలం సిద్దారెడ్డి ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోపరేటివ్ బ్యాంకి సిబ్బంది క్లబ్బుకు మొన్న ప్రారంభోత్సవం చేశారు.

ఉద్యోగస్తుల గృహాలు, వారు పని చేస్తున్న స్థలాలకు సాధ్యమైనంత సమీపంలో ఉండాలని, ప్రయోగాత్మకంగా వారి పిల్లలకు కిండర్ గార్డెన్ స్కూలు ప్రారంభిస్తే మంచిదని మంత్రి తమ ఉపన్యాసంలో సూచించారు.

బ్యాంకి మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వి. పి. మల్‌హోత్రా ప్రసంగిస్తూ ప్రయోజనాత్మకమైన వివిధ కార్యాలలో క్లబ్బు ప్రగతి పట్ల హర్షం వెలిబుచ్చారు. క్లబ్బు నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన వారికి అయన బహుమతులు పంచిపెట్టారు.

క్లబ్బు అధ్యక్షులు శ్రీ కె. సుందర రామయ్య స్వాగతం పలికారు.

రాష్ట్ర అధికార భాష సమీక్షా సంఘం సభ్యుల పర్యటన

ఈ నెల 10, 11, 12 తేదీలలో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 7— అధికార భాష ప్రగతిని సమీక్ష చేయడానికి 1967 సంవత్సరం నవంబర్‌లో విద్యాశాఖ మంత్రి శ్రీ వి. వి. నరసింహారావు అధ్యక్షతన ఏర్పడిన కమిటీ సభ్యులలో ఈ క్రింది వారు తాలూకా స్థాయికార్యాలయాలలో జరిగిన కృషిని పరిశీలించేందుకు ఈ నెల 10, 11, 12 తేదీలలో ఎర్రమగోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలలో పర్యటిస్తారు.

శాసనసభ్యులు శ్రీయుతులు బావిలాల గోపాలకృష్ణయ్య. టి నాగేశ్వరరావు. టి. నాగిరెడ్డి. శాసనమండలి సభ్యులు శ్రీ ఎన్. ఎ. వంగల్‌రెడ్డి. మాజీ సభ్యులు శ్రీ ఎన్. సోమయాజులు.

ఆంధ్ర బాలానంద సంఘం విహార యాత్ర

వరంగల్‌కు ఈ నెల 11 వ తేదీన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 7— ఆంధ్ర బాలానంద సంఘం బాల బాలికలు యాభై మందికి పైగా ఈనెల 11 వ తేదీన వరంగల్‌కు విహారయాత్ర చేస్తారు.

రెండు వారాలపాటు జరిగే ఈయాత్రలో కాకతీయ సామ్రాజ్య వైభవానికి చిహ్నాలైన ఓరుగల్లు కోట, వేయి స్తంభాలగుడి, రామప్ప దేవాలయం మొదలైన వాటిని వారు సందర్శిస్తారు.

ఈ సందర్భంలో వరంగల్ వద్ద నృత్య నాటిక వినోదములను ఈ బృందంవారు ప్రదర్శిస్తారు. బాల రచయితల గోష్ఠిని కూడా నిర్వహిస్తారు.



గుంటూరులో గోవరాజు ప్రసాద్ స్మారక క్రికెట్ పోటీలు జరిగాయి. గెలుపొందిన విజయవాడ కోల్ట్స్ జట్టు కెప్టెన్ శ్రీ ఎన్ బోసుబాబుకు ఇన్‌కమ్‌టాక్స్ శాఖ ఇన్‌వెస్టిగేటింగ్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీ ఎమ్.పి. నాయర్ ట్రోఫీని బహూకరిస్తున్న దృశ్యం

క్రీడారంగం

సిడ్నీ క్రికెట్ టెస్ట్

ఆస్ట్రేలియా జట్టు గెలిచే సూచనలు

రెండవ ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ జట్టు 324 పరుగులకు ఆలౌట్

సిడ్నీ, జనవరి 7—

ఇక్కడ జరుగుతున్న మూడవ క్రికెట్ టెస్ట్ పోటీలో వెస్టిండీస్ తమ రెండవ ఇన్నింగ్స్‌లో ఆట ముగిసే సమయానికి 15 నిమిషాలు ముందుగా 324 పరుగులకు అంతా అవుటయారు.

ఆ 15 నిమిషాల వ్యవధిలో ఆస్ట్రేలియా 15 పరుగులు చేశారు. మరొక 28 పరుగులు చేస్తే ఆస్ట్రేలియా విజయం పొందుతుంది.

వెస్టిండీస్ జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో బుర్జర్ సెంచరీ చేయడం విశేషం, 69 పరుగులు చేసి కన్టయి, 43 ఎక్సుగులు చేసి ఫెడరిక్స్ కూడా స్కోరు పెరగడానికి, ఇన్నింగ్స్ ఓటమి తప్పి పోవడానికి తోడ్పడ్డారు. టీ విరామ సమయానికి స్కోరు వివరాలు:

వెస్టిండీస్ మొదటి ఇన్నింగ్స్ 264, ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్ 547.

వెస్టిండీస్ రెండవ ఇన్నింగ్స్: ఫ్రెడరిక్స్ 43. క్యాస్టర్ 10, కన్టయి 69, బుర్జర్ బ్యాటింగ్ 72, నర్స్ 17, సోబర్స్ 36. లాయిడ్ బ్యాటింగ్ 12. ఎక్‌స్ట్రాలు 3 మొత్తం అయిదు వికెట్లు నష్టానికి 262.

జాతీయ పాఠశాలల క్రీడోత్సవాలు

రెండు కొత్త రికార్డుల స్థాపన

న్యూఢిల్లీ, జనవరి 7— 14వ జాతీయ పాఠశాలల క్రీడోత్సవాల సందర్భంగా ఇరువురు ప్రతిభావంతులు క్రీడాభిమానుల మన్ననలు పొందారు.

వంద మీటర్ల పరుగువందెంలో పంజాబుకు చెందిన అజబ్‌సింగ్ రికార్డు స్థాపించారు. ఈ బాలుడు నూరు మీటర్లు 10.9 సెకండ్ కాలంలో పరుగెత్తగలిగాడు.

100, 200, 400 మీటర్ల పరుగు పందాలు అన్నీ గెలిచిన ఇతడు "మరొక మిల్కాసింగ్" కాగలిగే అవకాశాలున్నాయని ఒక కోచ్ పేర్కొన్నారు.

బాలికల పోటీలో విర్మల ఉత్తర్యు 200 మీటర్ల పరుగులో కొత్త రికార్డును స్థాపించింది.

హాకీ మ్యాచ్‌లో ఉత్తరప్రదేశ్ జట్టు మధ్యప్రదేశ్, బీహార్ జట్లపై విజయాన్ని సాధించింది

బాలికల వాలీబాల్ సెమీఫైనల్స్‌లో కేరళ జట్టు న్యూఢిల్లీ జట్టును అతిచాకచక్యంతో ఓడించినది.

మొదటి రెండు గేములు ఓడిపోయిన ఈ జట్టు చివరి మూడు గేములు గెలిచి విజయాన్ని చేజిక్కించుకున్నారు.

ఉత్తర మండలం అంతర్విశ్వ విద్యాలయ క్రికెట్ పోటీలు

న్యూఢిల్లీ, జనవరి 7—ఉత్తరమండలం అంతర్ విశ్వవిద్యాలయ క్రికెట్ ఫైనల్స్ మొదటి రోజు ఢిల్లీ యూనివర్శిటీ జట్టు పంజాబ్ యూనివర్శిటీజట్టుపై తమ మొదటి ఇన్నింగ్స్‌లలో ఆరు వికెట్ల నష్టానికి 220 పరుగులు చేశారు.

అయిదు పరుగులకే రెండు వికెట్లు పోగొట్టుకున్న ఢిల్లీ జట్టు 65 పరుగుల మూడవ వికెట్టు పార్టనర్‌షిప్‌తో తిరిగి విజృంభించారు.

వినయలందా 35 పరుగులు వినోద్‌కర్మ 48 పరుగులు చేశారు. షీల్ మెహతా 34 పరుగులు చేశారు. స్కిప్పర్ రాజ నారాయణ్ (37), వినోద్‌గుప్తా (34 ఎన్. బీ.) స్కోరు 220 వరకు పెరగడానికి తోడ్పడ్డారు.

డ్యూరెండ్ ఫుట్‌బాల్

న్యూఢిల్లీ, జనవరి 7— డ్యూరెండు ఫుట్‌బాల్ పోటీలలో పూర్వపు విజేతలు తూర్పు బెంగాల్ క్లబ్బువారు లీడర్స్ క్లబ్బుపై 1.0 అధిక్యతతో విజయం సాధించారు.

అతి ముఖ్యమైన ఒక్క గోలును ఆట 75వ నిమిషంలో అర్జున్ చేశారు.

బ్యాంకి క్రికెట్

జైపూర్, జనవరి 7—నేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇంటర్ సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్స్‌లో ఫుద్రాసు స్టేట్ బ్యాంకి జట్టు జైపూర్ జట్టును 140 పరుగుల అధిక్యతతో ఓడించి రెండవ రౌండ్ చేరుకున్నది. ఫుద్రాసు గెలుపుకు 30 పరుగులకు అయిదు వికెట్లు తీసుకున్న వెంకట నారాయణ్ కారకుడు.

చిన్న పడవపై ఇరువురు వ్యక్తుల సాహసిక యాత్ర

త్వరలో కలకత్తా నుంచి అండమాన్ దీవులకు పయనం

కలకత్తా, జనవరి 7— ఇరువురు మనుషులు అండమాన్ దీవులకు సాహసయాత్ర చేసేనిమిత్తం ఒక చిన్న పడవను రక్షణ ఉత్పత్తుల సహాయమంత్రి శ్రీ ఎన్. ఎన్. మిశ్రా నిన్న ఇక్కడ ఒక క్లబ్బువారికి సమర్పించారు.

బృందం యాత్ర దిగ్విజయం కావాలని మంత్రి శుభాకాంక్షలు ఎలికారు.

క్లబ్బు అధ్యక్షులు ప్రసిద్ధ ఈతగాడు శ్రీ మిహిర్ సేన్ మంత్రి నుంచి పడవను స్వీకరిస్తూ, ఈ యాత్ర భారతదేశ చరిత్రలో ఉజ్వల ఘట్టం కాగలదని పేర్కొన్నారు.

ఈ పడవ పొడవు 20 అడుగులు. వెడల్పు అయిదు అడుగులు దీనికి తెరచాపగాని, కాబిన్‌కాని ఏమీ లేవు

నరసరావుపేటలో వాలీబాల్ సంఘం కార్యవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నరసరావుపేట, జనవరి 7— ఇటీవల టౌన్ వాలీబాల్ అసోసియేషన్‌వారు సమావేశమై నూతన సంవత్సరానికి ఈ క్రింది కార్యనిర్వాహకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు :

అధ్యక్షులు: శ్రీ కాసు వెంగళరెడ్డి. ఉపాధ్యక్షులు; సర్వశ్రీ తుమ్మల రామకోటయ్యచౌదరి, టి.ఏ. అలెగ్జాండర్. వై. హనిమిరెడ్డి, టి. వెంకటేశ్వరరావు. ఎ. అంజనేయులు, జి హనుమంతరావు.

సెక్రటరీ: శ్రీ పి. హరినాథ బాబు జాయింట్ సెక్రటరీ: శ్రీ పి అశీర్వాదం. కెప్టెన్: శ్రీ పి. శౌరయ్య. వైస్-కెప్టెన్: శ్రీ టి. శివరామకృష్ణయ్య, కోశాధికారి: జనాబ్ షేక్ మహబూబ్ సుబాని సాహెబ్.

మేనేజరు: శ్రీ టి హనుమంతరావు, కోచ్: శ్రీ ఎన్. వెంకటరెడ్డి. కరస్పాండెంటు; శ్రీ ఎన్. వి. బాలారావు,

సభ్యులు: సర్వశ్రీ కృష్ణ. ఎం కృష్ణ కె. వి. కృష్ణారెడ్డి. కె. ప్రేమారెడ్డి కె. ప కె. రామారావు, ఎం, హరిబాబు.

విపణి వీధి

విజయవాడ, జనవరి 7 —

బులియన్ మార్కెట్

పండి 1 కిలోగ్రామ్	515-00
10 గ్రాములు	5-20

కొబ్బరికాయలు (1000)

విజయవాడలో	380-00
పాలకొల్లులో	330-00
అమలాపురంలో	300-00

ధాన్యం (కొత్తవి)

అక్కుపట్ల 100 కి.గ్రా.	—
నెంబర్లు	39-00

బియ్యం (పాతవి)

అక్కుపట్ల	100-00
నెంబర్లు	118-00

అపరాలు

కందులు	—
మినుములు	90-00
పెసలు	80-00
శనగలు	85-00
వేరుశనగ కాయ	108-65
వేరుశనగ పప్పు	158-75
వేరుశనగ నూనె	330-60

మద్రాసు

మద్రాసు, జనవరి 7— (ఓపెనింగ్)

వేరుశనగపప్పు	12-00
వేరుశనగ నూనె	3 0-00
వేరుశనగ పిండి	37-00
ఆముదం నూనె	250-00





ఈ దిగువ కేంద్రములలో విజయవంతముగా నడచుచున్న 2 వ వారం

విజయవాడ	—	రాజమహేంద్రి టాకీస్
గుంటూరు	—	లిబర్టీ టాకీస్
నెల్లూరు	—	విజయమహల్
రాజమండ్రి	—	అప్సర థియేటర్
విశాఖపట్టణం	—	సరస్వతీ పిక్చర్ ప్యాలెస్
కాకినాడ	—	క్రౌను టాకీసు
విజయనగరం	—	వెంకటేశ్వరి టాకీస్
తెనాలి	—	గెయిటీ థియేటర్
భీమవరం	—	స్వామిజీ టాకీస్
మచిలీపట్టణం	—	దుర్గామహల్
తణుకు	—	వెంకటేశ్వరటాకీస్
తాడేపల్లిగూడెం	—	కృష్ణాబాలాజీ మహల్
అమలాపురం	—	శ్రీనివాస సినిమా
అనకాపల్లి	—	రమణా పిక్చరుప్యాలెస్
చీరాల	—	ప్రసాద్ పిక్చరుప్యాలెస్
ఒంగోలు	—	జయరామ టాకీస్
శ్రీకాకుళం	—	సీతారామ టాకీస్
పార్వతీపురం	—	వేణుగోపాల టాకీస్
రామచంద్రాపురం	—	అన్నపూర్ణ పిక్చర్ ప్యాలెస్
కర్నూలు	—	అలంకార్ టాకీస్
నంద్యాల	—	రామనాథ్ టాకీస్
తిరుపతి	—	మహమీస్ టాకీస్
చిత్తూరు	—	ప్రతాప్ టాకీస్
కడప	—	కృష్ణా పిక్చరుప్యాలెస్
అనంతపూర్	—	శ్రీ కాంతం థియేటరు
సికింద్రాబాద్	—	పారడైజ్
హైదరాబాద్	—	సాగర్ అండ్ కపుల్
వరంగల్	—	రాజరాజేశ్వరి టాకీసు
నిజామాబాద్	—	విజయ సినిమా

డిస్ట్రిబ్యూటర్లు: ఆంధ్ర; సీడెడ్ వాణీ: నైజాం. శారదా ఫిల్మ్స్: మైసూర్ కె సి. యన్. మూవీస్; బె గుంటూరు

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd. Vijayawada-2, Editor : Narla Venkateswara Rao.